

TGTEL/25/A1713

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక :222 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 28 జూలై 2026 | వెల : 4/-

### బహు శిరస్సుల జల రాక్షసిలా
# హైడ్రా తీరు



- హైడ్రా కమిషనర్‌గా కొనసాగే హక్కు లేదన్న హైకోర్టు
- ఆ పదవి నుంచి తప్పించాలని సీఎస్‌కు ఆదేశం
- ఆయన స్థానంలో మరో అధికారిని నియమించాలన్న న్యాయమూర్తి
- రంగనాథ్ క్షమాపణ అఫిడవిట్ తిరస్కరణ
- అది పశ్చాత్తాపం కాదు.. శిక్ష నుంచి తప్పించుకోవడానికి చేసే ప్రయత్నం మాత్రమే
- పదేపదే మా ఆదేశాలు ఉల్లంఘించి న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించారు
- హైడ్రా కమిషనర్‌గా ఆయనపై 63 ధిక్కరణ కేసులు...
- హైడ్రా ఉద్దేశం మంచిదే అయినా చట్టాన్ని పాటించాల్సిందే..
- గ్రీకు పురాణాల్లోని 'హైడ్రా' అనే బహు శిరస్సుల జల రాక్షసిలానే ఈ హైడ్రా తీరు
- ప్రభుత్వ సంస్థలు చట్టాన్ని అతిక్రమించే స్థాయికి చేరితే అది దేశానికే ప్రమాదకరమన్న హైకోర్టు



## యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై మంగళవారమే చర్చ

- అధికార, విపక్షాల మధ్య కుదిరిన సయోధ్య!
- జూలై 28న యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చ
- పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలపై ఉక్కుపాదం మోపేలా చట్టంలో కీలక సవరణలు
- విపక్షాలు నిరసన కొనసాగించడం వల్ల చర్చ సాధ్యపడలేదు

# తెలంగాణకు 13వ స్థానం



**పెట్టుబడులకు అనువైన రాష్ట్రాల ర్యాంకింగ్స్‌లో తెలంగాణకు 13వ స్థానం**

**పెద్ద రాష్ట్రాల కేటగిరీలో 10వ ర్యాంకు.. గుజరాత్‌కు అగ్రస్థానం**

**ప్రభుత్వ విధానాలు, వ్యాపార అనుకూలత, ఆర్థిక ఆరోగ్యంలో రాష్ట్రానికి మంచి మార్కులు**

**మౌలిక సదుపాయాల కల్పన,సంస్థాగత వాతావరణంలో మైనస్ మార్కులు**

**నీతి ఆయోగ్ 'ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీనెస్ ఇండెక్స్--2026' నివేదిక వెల్లడి**

హైదరాబాద్

పెట్టుబడులకు స్నేహపూర్వక వాతావరణం అంశంలో వివిధ కేటగిరీలు కలిపి తెలంగాణకు 100కు 47.3 మార్కులు వచ్చాయి. తద్వారా దేశవ్యాప్తంగా రాష్ట్రానికి 13వ ర్యాంకు లభించింది. అలాగే దేశంలోని పెద్ద రాష్ట్రాల కేటగిరీలో 10వ ర్యాంకు లభించింది. ఈ మేరకు నీతి ఆయోగ్.. 'పెట్టుబడులకు సంబం ధించిన స్నేహ పూర్వక వాతావరణం సూచిక-2 026'ను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం దేశంలోనే పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా గుజరాత్‌కు అగ్రస్థానం లభించింది. టాప్ 5 రాష్ట్రాల్లో గుజరాత్ (56.6 మార్కులు), మహారాష్ట్ర (53.7), - మిగతా3లో



## భారత కరెన్సీపై పదేళ్ల ఆంక్షలకు తెర

- రూ. 500 నోట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపాల్
- భారత కరెన్సీపై ఆంక్షలు సడలించిన నేపాల్
- రూ. 200, రూ. 500 నోట్ల వినియోగానికి అనుమతి

### 'సర్'కూ ఇది
# ఉపయుక్తం

**ఎల్రక్టానిక్ పద్ధతిలో రాష్ట్రంలోని అన్ని కుటుంబాల వివరాలు నిక్షిప్తం**




- ప్రతి కుటుంబానికి చెందిన 8 అంశాలు నమోదు
- మీ సేవ కేంద్రాల ద్వారా ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ
- ఈ సర్టిఫికెట్ ఎలాంటి హక్కులు కల్పించదు..లబ్ధి కలగదు
- ఉత్తర్వులు జారీ చేసిన రెవెన్యూ శాఖ

హైదరాబాద్

రాష్ట్రంలోని కుటుంబాల వివరాలన్నింటినీ ఎల్రక్టానిక్ పద్ధతిలో నమోదు చేయడం ద్వారా 'ఫ్యామిలీ రిజిస్టర్'రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పలు ప్రభుత్వ సేవలు పొందే విషయంలో కుటుంబ వివరాలకు సంబంధించిన నమ్మకమైన రికార్డును చూపించడంలో ఎదురవుతున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని, కుటుంబ వివరాల పరిశీలనలో ఏకరూపత, సులభంగా అందుబాటులో ఉండటం లక్ష్యంగా రికార్డును రూపొందించాలని సర్కారు - మిగతా3లో



## మరి రేవంత్ రాజీనామా చేయరా?

- సీఎం రేవంత్ విద్యాశాఖ మంత్రిగా ఉండగానే టెన్త్ క్లాస్ పేపర్ లీక్ అయ్యింది
- దేశ హితం కోసం ఏ వ్యవస్థ వచ్చినా తప్పులేదు
- దేశానికి నష్టం చేసే వ్యవస్థ మాత్రం ఉండకూడదు

### ఆకివీడు రామాలయానికి
## సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్



- ఆకివీడు రామాలయానికి సుప్రీంకోర్టు అనుమతి
- నిర్మాణ వ్యతిరేక పిటిషన్ కొట్టివేత
- కలెక్టర్ ఎన్‌వోసీ చట్టబద్ధమేనని స్పష్టీకరణ
- ప్రభుత్వ భూమిలో నిర్మాణానికి అభ్యంతరం లేదన్న కోర్టు



## అలా జరగకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు చేపడతాం

- కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ వార్నింగ్!
- విద్యార్థులపై పోలీసుల చర్యలు ఒప్పందానికి విరుద్ధమని కేంద్రంపై సీజేపీ ఆరోపణ
- ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరించుకొని అరెస్ట్ అయిన వారిని విడుదల చేయాలని డిమాండ్
- అలా జరగకుంటే మళ్లీ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని వార్నింగ్




## యుద్ధ విరామంతో దిగొచ్చిన చమురు ధరలు

- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తత తగ్గడంతో చమురు ధరల పతనం
- బ్రెంట్, డబ్ల్యూటీఐ ధరలు ఏడు శాతం వరకు తగ్గదల
- దౌత్యపరమైన పరిష్కారంపై మార్కెట్‌లో ఆశలు
- ఇంకా పూర్తిగా తొలగని సరఫరా అంతరాయ భయాలు
- చమురు పతనంతో రూపాయికి భారీ ఊరట

**ఒక్కరోజే 7 శాతం పతనం**

# యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై మంగళవారమే చర్చ

పబ్లిక్ పరీక్షల్లో అక్రమాల నిరోధానికి రూపొందించిన చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై జరిగిన ఆందోళనల్లో విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసినందుకు హోంమంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలంటూ విపక్షాలు నినాదాల మధ్య బిల్లును సభ ముందుకు తీసుకొచ్చింది. అయితే విపక్షాల నిరసనలతో ఎలాంటి చర్చ జరగనుండానే ఉభయ సభలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధికార, విపక్ష సభ్యులతో చర్చించి సయోధ్య కుదిర్చారు. దీనితో మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది.



పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాలను లీక్ చేసే వారిని కఠినంగా శిక్షించడమే లక్ష్యంగా కేంద్రం పరీక్షల్లో అక్రమాల నిరోధక చట్ట సవరణ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టింది. విపక్ష సభ్యుల ఆందోళన మధ్య కేంద్రమంత్రి జితేంద్రసింగ్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలపై ఉక్కుపాదం మోపేలా చట్టంలో కీలక సవరణలు ప్రతిపాదించినట్లు తెలిపారు. అయితే విపక్షాలు నిరసన కొనసాగించడం వల్ల చర్చ సాధ్యపడలేదు. ఈ క్రమంలో సభ మొదట 12 గంటలకు తర్వాత 2గంటలకు వాయిదా పడింది. తిరిగి సమావేశమైన తర్వాత కూడా విపక్షాలు ఆందోళన కొనసాగించగా స్పీకర్ అధికార, విపక్ష సభ్యులకు 3 గంటలు సమయం ఇచ్చారు. విభేదాలు పరిష్కరించుకోవాలని కోరుతూ సభను సాయంత్రం ఐదు గంటలకు వాయిదా వేశారు. అయితే తిరిగి సమావేశమైనా పరిస్థితిలో మార్పు లేకపోవడం వల్ల సభ మంగళవారానికి వాయిదా పడింది.

రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్ పై చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి. వారి నిరసనల మధ్య సభ మూడు సార్లు వాయిదా పడింది. మధ్యాహ్నం 3 గంటల సమయంలో బిల్లును సభలో ప్రవేశపెట్టి చర్చించేందుకు సభ్యులు సహకరించాలని రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ సింగ్ కోరినప్పటికీ విపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించారు. ఈ క్రమంలో సభ సాయంత్రం 5గంటల 15 నిమిషాలకు వాయిదా పడింది. తిరిగి సమావేశమైన తర్వాత

చర్చకు సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విపక్షాలను మరోసారి కోరారు.

"పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో అక్రమాల నిరోధానికి అత్యంత కీలకమైన బిల్లును తీసుకొచ్చాం. ఈ బిల్లుపై చర్చ కోసం నిన్న కోరాను. ఇవాళ ఉదయం నుంచి అభ్యర్థిస్తూనే ఉన్నాను.

కానీ మీరు (విపక్షాలు)వ్యతిరేకిస్తున్నారు. మళ్లీ కాంగ్రెస్ వాళు బయటకు వెళ్లి సభలో మమ్మల్ని మాట్లాడనియ్యడం లేదని చెబుతున్నారు. నేను చేతులు జోడించి కోరుతున్నా, మీరు సభలో మాట్లాడండి. కానీ మీరేమో మాట్లడడం లేదు. ఇదేం పద్ధతి?" అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. అయితే విద్యార్థులపై లాఠీఛార్జ్ విషయంలో హోంమంత్రి ప్రకటన చేయాలని విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే డిమాండ్ చేశారు. "చర్చకు మేమేమీ భయపడడం లేదు. చర్చకు సిద్ధంగా ఉన్నాం. కానీ హోంమంత్రి సభకు వచ్చి ప్రకటన చేయాలి. లాఠీఛార్జ్ చేసి విద్యార్థులను చావగొట్టారు. దీనిపై సమాధానం చెప్పాలి" అని మల్లికార్జున ఖర్గే అని అన్నారు. దీని తర్వాత ఉపాధ్యక్షుడు హరివంశ్ సభను మంగళవారానికి వాయిదా వేశారు.

అయితే లోక్‌సభలోని అన్నిపక్షాలతో సమావేశమైన స్పీకర్ ఓంబిర్లా అత్యంత కీలకమైన బిల్లుపై చర్చకు సహకరించాలని కోరారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంగళవారం చర్చ

చేపట్టేందుకు అన్నిపక్షాలు అంగీకరించినట్లు పార్లమెంటు వర్గాలు తెలిపాయి.

**ఈ బిల్లులో ఏముంది?**

ఈ ప్రతిపాదిత బిల్లు ప్రకారం, పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించారు. జరిమానాను రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేశారు. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను రూ.1కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చారు. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదనలు చేశారు. ఒక వేళ నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 కోట్ల వరకు జరిమానా విధించనున్నారని తెలుస్తోంది.

# అలా జరగకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు చేపడతాం

నీట్ ఆందోళనల సందర్భంగా కేంద్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించారని ఆరోపిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (జజీపీ) కేంద్ర ప్రభుత్వానికి మరోసారి వార్నింగ్ ఇచ్చింది. విద్యార్థులపై నమోదైన కేసుల్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో మళ్లీ దేశవ్యాప్తంగా నిరసనలకు దిగుతామని హెచ్చరించింది. సోమవారం రోజు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పార్టీ ప్రతినిధి ఆశుతోష్ రాంకా– బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌లను ఉద్దేశించి పోస్ట్ చేశారు. నిరసనకారులపై ఎలాంటి పోలీసు చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని పాటించడం లేదని ఆరోపించారు.



బిహార్, బెంగాల్‌లో వందల మంది విద్యార్థుల్ని అరెస్ట్ చేశారని, దిల్లీ సహా ఇతర రాష్ట్రాల్లో ఆందోళనకు మద్దతు ఇచ్చిన వాలంటీర్లను పోలీసులు వేధిస్తున్నారని రాంకా ట్వీట్ చేశారు. నిరసనకారులపై రిజిస్టర్ అయిన అన్ని ఎఫ్ఐఆర్‌లను వెంటనే రద్దు చేయాలని, ఇప్పటికే అదుపులోకి తీసుకున్న విద్యార్థుల్ని విడుదల చేయాలని అన్నారు. ఇంకా భవిష్యత్తులో కూడా కొత్త కేసులు నమోదు చేయబోమని లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన రాంకా– జులై 25న మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో జరిగిన మూడో విడత చర్చల్లో కీలక ఒప్పందం కుదిరిందని వెల్లడించారు. జంతర్ మంతర్ నిరసనలు, జులై 20న జరిగిన ఆందోళనతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలకు సంబంధించి నిరసనకారులు, నిర్వాహకులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవాలన్న ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. భవిష్యత్తులో కూడా కొత్త కేసులు నమోదు చేయబోమని హామీ ఇచ్చిందన్నారు.

ఈ ఒప్పందానికి సంబంధించిన డ్రాఫ్ట్ పేపర్లను తాము ఇప్పటికే జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌కు అందజేశామని, మంగళవారం నాటికి ప్రభుత్వం కూడా లిఖితపూర్వక ఒప్పందం ప్రతిని అందిస్తామని చెప్పిందని ఆశుతోష్ రాంకా అన్నారు. ఇరు పక్షాల న్యాయవాదులు పరిశీలించిన తర్వాత తుది ఒప్పందం ఖరారవుతుందని చెప్పారు. మంగళవారం లోపు ప్రభుత్వం లిఖితపూర్వక ఒప్పందాన్ని అందించకపోతే, వివిధ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకున్న విద్యార్థులు, యువతను విడుదల చేయకుంటే కాక్రోచ్ జనతా పార్టీ మళ్లీ దేశవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా పార్లమెంటులో కూడా ఈ అంశం ప్రతిధ్వనించింది. బిహార్‌లో విద్యార్థులపై పోలీసుల చర్యలు, కాల్పుల ఆరోపణలపై సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దీనికి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**న్యాయసహాయం కోసం ఆన్‌లైన్ ఎయిడ్ ఫండ్!**

నీట్ పేపర్ లీక్ అంశంపై ఆందోళన ముగిసిన తర్వాత కూడా విద్యార్థులపై కేసులు నమోదు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసిన సీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులు, నిర్వాహకులకు న్యాయ సహాయం అందించేందుకు ప్రజల విరాళాలతో ఆన్‌లైన్ లీగల్ ఎయిడ్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. గతంలో జరిగిన పలు ఉద్యమాల్లో నిరసనలు ముగిసిన తర్వాత పలువురిని లక్ష్యంగా చేసుకొని, తప్పుడు కేసులు పెట్టిన ఘటనలు జరిగాయని సీజేపీ ప్రధాన ప్రతినిధి సౌరవ్ దాస్ అన్నారు. అదే పరిస్థితి మళ్లీ తలెత్తే అవకాశం ఉందనే అనుమానంతో ఉద్యమాన్ని విరమించే ముందు, తర్వాత కూడా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సలహాలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారికి న్యాయ సహాయం అందించేందుకు తాను రూ. 1 కోటి విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు కపిల్ సిబల్. దేశవ్యాప్తంగా న్యాయవాదులు కూడా ముందుకొచ్చి విద్యార్థులకు న్యాయ సహాయం అందించాలని పిలుపునిచ్చారు.

**ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో తొలి విచారణ వాయిదా**

నీట్– యూజీ 2026 పేపర్ లీక్ కేసు విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో తొలి విచారణ సోమవారం వాయిదా పడింది. ఈ కేసులో సీబీఐ తరఫున న్యాయవాది ఎవరూ హాజరుకాకపోవడంతో న్యాయస్థానం విచారణను ఆగస్ట్ 3 కు వాయిదా వేస్తూ, తదుపరి విచారణకు తప్పనిసరిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని ఆదేశించింది. ఈ పరిణామంపై కాంగ్రెస్, కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ– 'పేపర్ లీక్ కేసుల్ని వేగంగా విచారించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశామని కేంద్రం చెబుతుంటే, తొలి విచారణకే సీబీఐ న్యాయవాది హాజరుకాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.' అని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎలా చెప్పగలదని ప్రశ్నించారు.

**జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల సందడి!**

మరోవైపు జంతర్ మంతర్ దగ్గర 36 రోజుల పాటు సాగిన సీజేపీ విద్యార్థుల నిరసనల తర్వాత అక్కడ పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. నిరసన శిబిరాలు తొలగించినప్పటికీ, ఆందోళనలు జరిగిన ప్రదేశాన్ని చూసేందుకు దిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి విద్యార్థులు, యువత అక్కడికి వస్తున్నారు. కొందరు సెల్ఫీలు తీసుకుంటుండగా, మరికొందరు సోషల్ మీడియాలో చూసిన ప్రదేశాన్ని ప్రత్యక్షంగా చూడాలని వచ్చినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో జంతర్ మంతర్ వద్ద కొత్త నిరసనలు కూడా ప్రారంభమయ్యాయి. గోర్ఖాలాండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం గోర్ఖాలాండ్ రాష్ట్రీయ మంచ్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మరోవైపు మహిళలకు పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మరో మహిళా సంఘం కూడా నిరసనలు కొనసాగిస్తోంది.

## ఆకివీడు రామాలయానికి సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్


పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో ప్రతిపాదిత రామాలయ నిర్మాణానికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. ఆలయ నిర్మాణాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో నిర్మాణానికి మార్గం సుగమమైంది. జిల్లా కలెక్టర్ జారీ చేసిన నిరభ్యంతర పత్రం చట్టబద్ధమేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.



ప్రభుత్వ స్థలంలో నిబంధనల మేరకు ఆలయ నిర్మాణం చేపట్టడంలో ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొంది. ఆలయ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌లో బలం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వ భూమిలో నిబంధనలకు అనుగుణంగా ఆలయం నిర్మించేందుకు అనుమతి ఇవ్వడంలో తప్పేమీ లేదని వెల్లడించింది. సుప్రీంకోర్టు తీర్పును స్థానికులు, భక్తులు స్వాగతించారు. ఆలయ నిర్మాణ పనులు ఇక వేగం పుంజుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ తీర్పు రామభక్తులకు ఆనందాన్ని కలిగించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హర్షం వ్యక్తం చేశారు. "ఆకివీడులో రామాలయ నిర్మాణానికి సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆలయ నిర్మాణానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది. సత్యం గెలిచింది. ధర్మం గెలిచింది. శ్రీరాముడు గెలిచాడు. జై శ్రీరామ్" అంటూ 'ఎక్స్' వేదికగా స్పందించారు

## యుద్ధ విరామంతో దిగొచ్చిన చమురు ధరలు

అమెరికా–ఇరాన్ మధ్య వారాంతంలో సైనిక దాడులు నిలిచిపోవడంతో అంతర్జాతీయ ముడి చమురు ధరలు సోమవారం భారీగా తగ్గాయి. బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా ఏడు శాతం మేర పడిపోగా, అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) చమురు కూడా ఏడు శాతం వరకు తగ్గింది. దీంతో గత మూడు వారాలుగా కొనసాగిన భారీ ర్యాలీకి



తాత్కాలిక బ్రేక్ పడింది. ఇరాన్ ఇకపై అమెరికా దాడులు జరగనంత వరకు తాము కూడా దాడులకు దిగబోమని సంకేతాలు ఇవ్వడంతో ఉద్రిక్తతలు తగ్గుతాయన్న అంచనాలు మార్కెట్‌లో పెరిగాయి. దీంతో బ్రెంట్ చమురు ధర బ్యారెల్‌కు సుమారు 91 డాలర్ల వద్దకు, డబ్ల్యూటీఐ ధర 85 డాలర్ల దిగువకు చేరింది. గత వారంలో హర్మూజ్, బాబ్ ఎల్ మండెబ్ జలసంధుల్లో సరఫరాలకు అంతరాయం ఏర్పడుతుందనే భయంతో బ్రెంట్ ధర 100 డాలర్ల మార్కును దాటిన విషయం తెలిసిందే. అయితే ప్రమాదం పూర్తిగా తొలగిపోలేదని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎర్ర సముద్రంలోని సౌదీ అరామ్‌కో చమురు కేంద్రాలపై హౌతీ తిరుగుబాటుదారుల దాడులు భౌగోళిక ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్నట్లు సూచిస్తున్నాయని పేర్కొంటున్నారు. హర్మూజ్ జలసంధి మీదుగా రవాణా కూడా ఇంకా పూర్తిగా సాధారణ స్థితికి రాలేదని గుర్తుచేస్తున్నారు.

## భారత కరెన్సీపై పదేళ్ల ఆంక్షలకు తెర



భారత కరెన్సీ వినియోగంపై నేపాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు పదేళ్లుగా కొనసాగుతున్న ఆంక్షలను సడలిస్తూ, రూ. 200, రూ. 500 విలువైన భారత కరెన్సీ నోట్లను దేశంలోకి తీసుకురావడానికి, తీసుకెళ్లడానికి అనుమతించింది. భారతీయులు, నేపాలీ పౌరులు ఇరు దేశాల మధ్య ప్రయాణించేటప్పుడు రూ. 25,000 పరిమితికి లోబడి ఈ నోట్లను తమ వెంట ఉంచుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో 2016లో భారత్ చేపట్టిన నోట్ల రద్దు అనంతరం విధించిన నిబంధనలకు తెరపడినట్లయింది. నేపాల్ రాష్ట్ర బ్యాంక్ (ఎన్ఆర్‌బీ) ఈ మేరకు ఒక అధికారిక ప్రకటనను తిరిగి జారీ చేసింది. 2016 నవంబర్ 9 తర్వాత ముద్రించిన కొత్త రూ. 200, రూ. 500 నోట్లకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేసింది. నోట్ల రద్దుకు ముందు చెలామణిలో ఉన్న పాత రూ. 500, రూ. 1,000 నోట్లపై నిషేధం యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది. వాస్తవానికి ఈ నిబంధనలు ఫిబ్రవరి 11నే నేపాల్ గెజిట్‌లో ప్రచురితమైనప్పటికీ, అమలులో స్పష్టత కోసం కేంద్ర బ్యాంక్ మరోసారి ఈ ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులపై ఎన్ఆర్‌బీ ప్రతినిధి గురు ప్రసాద్ పౌడెల్ మాట్లాడుతూ.. నేపాల్ పౌరులు భారత్ నుంచి మాత్రమే ఈ కరెన్సీని దేశంలోకి తీసుకురావాలని, అలాగే నేపాల్ నుంచి భారత్‌కు తప్ప మరే ఇతర దేశానికీ తీసుకెళ్లరాదని స్పష్టం చేశారు. ఈ తాజా నిర్ణయంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారం, పర్యాటకం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా నేపాలీ వ్యాపారులు, భారత పర్యాటకులకు ఇది ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. భారత్, నేపాల్ మధ్య స్వేచ్ఛాయుత సరిహద్దు ఉండటంతో పాటు ప్రజల మధ్య, వాణిజ్యపరంగా బలమైన సంబంధాలు ఉన్నాయి. భారత్, నేపాల్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. నోట్ల రద్దు తర్వాత కేవలం రూ. 100, అంతకంటే తక్కువ విలువైన నోట్లను మాత్రమే అనుమతించడంతో ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు మొత్తం నగదు పరిమితి రూ. 25,000గా ఉన్నప్పటికీ, అధిక విలువ కలిగిన నోట్లను అనుమతించడం వల్ల సరిహద్దుల్లో నగదు లావాదేవీలు సులభతరం కానున్నాయి. ఇతర విదేశీ కరెన్సీల విషయంలో ఎటువంటి డిక్లరేషన్ లేకుండా 5,000 డాలర్ల వరకు దేశంలోకి తీసుకువచ్చే నిబంధన యధాతథంగా కొనసాగుతుంది.

# రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలి

అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ ఆరోపణలపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనపై రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. ఐజీ ఎస్.కిరణ్? నేతృత్వంలో నలుగురు సభ్యుల



బృందం విరాళాల దుర్వినియోగంపై దర్యాప్తు చేస్తోందని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, సిట్‌లో ఐదో సభ్యుడిగా ఫోరెన్సిక్ ఆడిటర్‌ను కూడా చేర్చాలని ఆదేశించారు. విరాళాల నిధుల మళ్లింపు, రికార్డుల తనిఖీకి ఫోరెన్సిక్ నిపుణుడి అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తును వేగవంతం చేయాలని సిట్‌ను ఆదేశించిన ధర్మాసనం, రెండు వారాల్లో దర్యాప్తు పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించింది. అయితే విరాళాల వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టాలన్న పిటిషనర్ విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. సిట్ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు కీలక విషయాలు వెల్లడించారు. "మేము ఇన్?స్పెక్టర్? జనరల్ ఆఫ్? పోలీస్? కిరణ్? ఎస్? నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశాం. ఇందులో ఒక డిప్యూటీ ఇన్?స్పెక్టర్? జనరల్ (డీఐజీ), ఒక సీనియర్? సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్? (ఎస్?ఎస్?పీ), ఒక అడిషనల్ సూపరింటెండెంట్? ఆఫ్ పోలీస్? (ఏఎస్?పీ) ఉన్నారు. ఈ బృందంలో ఫోరెన్సిక్? ఆడిటర్?ను కూడా భాగం చేస్తాం. జులై 25న ఏర్పాటైన ఈ సిట్ ప్రస్తుతం ఈ? కేసును దర్యాప్తు చేస్తోంది " అని చెప్పారు. ఇక పిటిషనర్లలో ఒకరి తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్? దేవదత్? కామత్ తన వాదనలు వినిపిస్తూ, "ప్రజలు రూ.500, రూ.1000 నోట్లను విరాళాలుగా ఇచ్చారు. కానీ ఆ డబ్బు ట్రస్ట్?కు చేరలేదు. ట్రస్ట్?కు లభించిన మొత్తాన్ని వెబ్?సైట్?లో ఉంచితే, తమ డబ్బు ఎక్కడకు చేరిందో ప్రజలు తెలుసుకుంటారు. ఇదేమీ లిటిగేషన్? వ్యాజ్యం కాదు" అని అన్నారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం సిట్?కు అన్ని వివరాలు పరిశీలించే అవకాశం ఉంటుందని, పైగా ప్రస్తుతానికి ఈ కేసును క్లోజ్ చేయడం లేదని పేర్కొంది. "ప్రస్తుతానికి మీరంతా సమస్యలను నోట్ చేసుకోండి. ఇప్పుడు మా పూర్తి దృష్టి దర్యాప్తుపైనే ఉంది. మనకు వేగవంతమైన, నాణ్యమైన దర్యాప్తు అవసరం. మూకు నివేదిక సమర్పించమని వారిని అడుగుతున్నాం. మిగిలిన విషయాలను మేము తర్వాతి దశలో నిర్ణయిస్తాం" అని బెంచ్? స్పష్టం చేసింది.


**రాజకీయం చేయొద్దు**

ఇంతకు ముందు అయోధ్య రామమందిర విరాళాల కేసుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును రాజకీయం చేయవద్దని, కోర్టులు రాజకీయాలకు వేదిక కాదని స్పష్టం చేసింది. ఇది ఒక సాధారణ నేరమని, తాము సరైన మార్గంలో దర్యాప్తు జరిగేలా చూస్తామని తెలిపింది. కాగా, ఈ కేసు దర్యాప్తునకు యూపీ గవర్నమెంట్ ఓ సిట్?ను ఏర్పాటు చేసిందని, ప్రస్తుతం ఆ రాష్ట్ర పోలీసులు దానిపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారని సుప్రీంకోర్టుకు సొలిసిటర్ జనరల్ వెల్లడించారు. దీనితో సుప్రీంకోర్టు తదుపరి విచారణను జులై 27కు వాయిదా వేసింది.

సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్? వి.మోహనాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసుపై విచారణ చేసింది. ఈ సందర్భంగా అయోధ్య రామమందిర విరాళాల అక్రమాలపై విచారణ సిట్? చేయవచ్చా? అని ఉత్తరప్రదేశ్? ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అంతకుముందు సొలిసిటర్ జనరల్ మెహతా మాట్లాడుతూ, కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఉత్తరప్రదేశ్? రాష్ట్ర ప్రభుత్వం స్టేటస్? రిపోర్టు దాఖలు చేసిందని తెలిపారు. "దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటి వరకు 8 మందిని అరెస్టు చేశారు. నేను అంత కంటే ఎక్కువ వివరాలు వెల్లడించలేను" అని అన్నారు. దీనితో కేసును సిట్? దర్యాప్తు చేస్తోందా? అని కోర్టు ప్రశ్నించగా, "నిజానిజాలను తెలుసుకోవడానికి మాత్రమే సిట్? ఏర్పాటు చేశారు. ఇప్పుడు దీనిని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో ఒక నేరం జరిగిందని మాత్రమే సిట్? కనిపెట్టింది" అని తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు.

# ఆగస్టు3లోగా ఓటరు వివరాల నమోదు పత్రం సమర్పించండి,ఓటు హక్కును పరిరక్షించుకోండి..

**రంగారెడ్డి జిల్లా,బ్యూరో,జులై27(సూర్యరేఖ)** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు ఓటు హక్కు ప్రభుత్వాల ఏర్పాటులో,ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించడం లో,ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుంది.అలాంటి అమూల్యమైన హక్కును పరిరక్షించుకోవాలంటే ప్రతి అర్హ పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా చూసుకోవడం అత్యంత అవసరం.భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తుది దశకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు తన ఓటరు వివరాల నమోదు పత్రాన్ని పూర్తిగా నింపి సంబంధిత బూత్ స్థాయి అధికారికి ఆగస్టు 3లోగా తప్పనిసరిగా సమర్పించాలి.ఇది కేవలం పరిపాలనా ప్రక్రియ మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు నిర్వర్తించాల్సిన బాధ్యత కూడా.ఎన్నికల సంఘం ప్రతి ఎన్నికను నిష్పాక్షికంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు ఓటరు జాబితాను ఎప్పటికప్పుడు నవీకరిస్తోంది.చిరునామా మార్పులు,కుటుంబ వివరాలు,కొత్తగా అర్హత పొందిన ఓటర్లు,మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను నమోదు చేసి ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.ఓటరు వివరాల నమోదు పత్రం ద్వారా ఓటరి వివరాలను ధృవీకరించి,ఓటరు జాబితాలో సరైన సమాచారం నమోదయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. ఇంటింటికీ వెళ్లి బూత్ స్థాయి అధికారులు పత్రాలను అందజేస్తున్నారు.ప్రతి ఓటరు వాటిని పూర్తిగా నింపి వెంటనే తిరిగి అధికారికి అందజేయాలి.ఆగస్టు 3తో పత్రాల స్వీకరణ గడువు ముగియనుంది.గడువులోగా పత్రం సమర్పించని వారి వివరాలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలనకు గురవుతాయి.అనంతరం వారి పేరు ఓటరు జాబితాలో కొనసాగకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుంది.అందువల్ల ప్రతి అర్హ ఓటరు గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.రంగారెడ్డి జిల్లాలో ఓటరు వివరాల నమోదు ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ ఇంకా గణనీయ సంఖ్యలో పత్రాలు సమర్పించాల్సి ఉంది.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 68.87శాతం,ఎల్.బి.నగర్ 50.75శాతం ,మహేశ్వరం 53.70శాతం,రాజేంద్రనగర్ 55.40శాతం, శేరిలింగంపల్లి 53.94శాతం,చేవెళ్ల 77.44శాతం,కల్వకుర్తి 85.66శాతం, షాద్‌నగర్ 83.12శాతం పురోగతి నమోదైంది.జిల్లా మొత్తం పురోగతి 60.79శాతం మాత్రమే ఉండటంతో ఇంకా వేలాది మంది ఓటర్లు తమ పత్రాలను సమర్పించాల్సి ఉంది.ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో స్పందన మరింత పెరగాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.జిల్లా



కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి అర్హ ఓటరు ఆగస్టు 3లోగా తప్పనిసరిగా ఓటరు వివరాల నమోదు పత్రాన్ని సమర్పించాలని కోరారు.గడువులోగా పత్రం సమర్పించని వారి వివరాలు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలనకు గురవుతాయని, అవసరమైన ప్రక్రియ అనంతరం ఓటరు జాబితాలో పేరు కొనసాగకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు.చివరి రోజు వరకు వేచి ఉండకుండా వెంటనే బూత్ స్థాయి అధికారిని సంప్రదించి నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రతి కుటుంబం తమ ఇంటిలోని అర్హులందరూ ఓటరు వివరాల నమోదు పత్రాలు సమర్పించారో లేదో నిర్ధారించుకోవాలని,బంధువులు,స్నేహితులు,పొరుగువారికి కూడా ఈ విషయాన్ని తెలియజేసి గడువులోగా పత్రాలు సమర్పించేలా చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు.ఆగస్టు 3తో గడువు ముగియనున్నందున ప్రతి అర్హ ఓటరు వెంటనే ఓటరు వివరాల నమోదు పత్రాన్ని సమర్పించి తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఎన్నికల అధికారులు విజ్ఞప్తి చేశారు.

# బహు శిరస్సుల జల రాక్షసిలా 'హైడ్రా' తీరు




**హైదరాబాద్:** ప్రజల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వ సంస్థలు చట్టాన్ని అతిక్రమించే స్థాయికి చేరుకుంటే అది దేశానికే ప్రమాదకరం. కోర్టుల ఆదేశాలను పక్కనబెట్టి స్వతంత్ర అధికార కేంద్రాలుగా వ్యవహరిస్తే అది న్యాయవ్యవస్థకు 'మరణ ఘంటిక'గా మారుతుంది. న్యాయపాలన, రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ప్రభుత్వ సంస్థకు అత్యంత ప్రాథమిక బాధ్యత. న్యాయస్థానాన్ని ప్రజలు ఆశ్రయించడం రాజ్యాంగబద్ధమైన ప్రాథమిక హక్కు. కోర్టు తీర్పు అనుకూలంగా వస్తే వెంటనే ఆ ఫలితాన్ని పొందడం అందులో భాగమే. అయితే ఆ తీర్పు అమలు కానంత వరకు న్యాయం జరగనట్లే లెక్క. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరితో వరుసగా ధిక్కార పిటిషన్లు దాఖలవుతున్నాయి. ప్రస్తుతం హైకోర్టులో 9,290 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను ఆ పోస్టు నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తక్షణమే మరో సమర్థ అధికారిని ఆ పోస్టులో నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి స్పష్టం చేసింది. రంగనాథ్ పదేపదే తమ ఆదేశాలు ఉల్లంఘించి న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించారంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఒకే కేసులో మూడు ధిక్కరణ కేసులు నమోదైనా కోర్టు ఆదేశాలపై ఏమాత్రం గౌరవం చూపకపోవడం తీవ్ర ఆందోళనకరమని పేర్కొంది. ఇలాంటి అధికారి హైడ్రా కమిషనర్‌గా కొనసాగితే రాష్ట్రంలో చట్టబద్ధ పాలన ప్రమాదంలో పడుతుందని హెచ్చరించింది. గతంలోనే హెచ్చరించినా ఎలాంటి మార్పు కనిపించలేదంటూ అసంతృప్తి వ్యక్తం చేసింది.

న్యాయస్థానాల గౌరవాన్ని కాపాడేందుకు ఇలాంటి చర్యలు తీసుకోక తప్పడం లేదని వెల్లడించింది. ఆయన దాఖలు చేసిన క్షమాపణను అంగీకరించబోమంటూ సదరు అఫిడవిట్‌ను కూడా తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఏర్పాటు ఉద్దేశం మంచిదే కానీ, ఎవరైనా చట్టాన్ని పాటించాల్సిందేనని తేల్చిచెప్పింది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మండలం లోతుకుంట భూ వివాదంలో శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన ధిక్కార కేసుపై జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం సోమవారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా క్షమాపణ కోరుతూ రంగనాథ్ అఫిడవిట్ దాఖలు చేశారు. ప్రభుత్వం తరఫున ఏజీ ఎ.సుదర్శన్‌రెడ్డి, పిటిషనర్ తరఫున న్యాయవాది హరీశ్‌కుమార్ హాజరయ్యారు. అనంతరం న్యాయమూర్తి ఉత్తర్వులు వెలువరించారు.

**తీర్పులు అమలు కాకపోతే హక్కులు నిరర్థకం**

'ప్రజాస్వామ్య వ్యవస్థలో కోర్టు ఉత్తర్వులను ప్రభుత్వం ఎంత గౌరవిస్తుందనేదే దాని నిబద్ధతకు నిజమైన కొలమానం. న్యాయస్థానాల గౌరవం వాటి తీర్పులను వెంటనే అమలు చేయడంలోనే ఉంటుంది. కోర్టు ఉత్తర్వులు వెంటనే అమలైతేనే పౌరుడు న్యాయం పొందుతారు. అమలు చేయకుండా ఆలస్యం చేయడం కోర్టు ధిక్కరణే. తీర్పులు అమలు కాకపోతే రాజ్యాంగ బద్ధమైన హక్కులే నిరర్థకంగా మారతాయి. ప్రభుత్వ యంత్రాంగంలో వాటి అమలును పర్యవేక్షించే సమర్థమైన వ్యవస్థ ఉండాలి. గ్రీకు పురాణాల్లోని 'హైడ్రా'అనే బహుశిరస్సుల జల రాక్షసిలా ఈ హైడ్రా మారుతోంది. ఒక తల నరికితే మరిన్ని తలలు పుట్టే భీకర జీవి అది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం, మరో ధిక్కరణ పిటిషన్ దాఖలు కావడం ఇదే తరహాలో కనిపిస్తోంది. అంత పెద్ద రాక్షసిపై అక్కడ న్యాయమే గెలిచింది. అలాగే కోర్టులు కూడా చట్ట పరిపాలనను కాపాడటంలో వెనక్కి తగ్గవు. హైడ్రా అనే పేరుతో పనిచేసే సంస్థ కూడా చట్టంపై పైచేయి సాధించలేదని గుర్తుంచుకోవాలి.

**ఒకే అధికారి.. 63 ధిక్కరణ కేసులు**

2016లో దాఖలైన రిట్ పిటిషన్‌పై కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల తర్వాత కూడా వాటిని అమలు చేయకపోవడంతో 2021లో తొలి ధిక్కరణ కేసు.. 2026లో మరోసారి అదే అంశంపై రెండో ధిక్కరణ కేసు.. ప్రస్తుతం మూడోసారి కూడా కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడంతో ఈ ధిక్కరణ కేసు విచారణకు వచ్చింది. రిట్ పిటిషన్, అప్పీల్, సివిల్ సూట్, సిటీ సివిల్ కోర్టు అప్పీల్ వరకు అన్ని దశల్లోనూ పిటిషనర్‌కు అనుకూలంగానే తీర్పులు వచ్చినా, వాటిని గౌరవించకుండా వ్యవహరించడం అత్యంత విచారకరం. హైడ్రా కమిషనర్‌పై మొత్తం 63 ధిక్కరణ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఒకటిన్నర నుంచి రెండేళ్ల వ్యవధిలో ఒకే అధికారిపై ఇన్ని కేసులు రావడం సాధారణ విషయం కాదు. ఇలాంటి కేసులను విచారించడానికే కోర్టులు ఎంతో విలువైన సమయం వెచ్చించాల్సి వస్తోంది. కోర్టు ఉత్తర్వులను అధికారులు గౌరవించకపోతే న్యాయవ్యవస్థ ఎలా పనిచేస్తుంది? కోర్టులు ప్రజల హక్కులను కాపాడటానికే ఉన్నాయి. ప్రభుత్వ సంస్థలు లేదా అధికారులు దాని ఉత్తర్వులను ధిక్కరించి, పౌరుల హక్కులను కాలరాస్తే.. అది న్యాయవ్యవస్థకే సవాలుగా మారుతుంది. అలాంటి పరిస్థితిని కోర్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోవు.

**క్షమాపణ అంగీకరించే పరిస్థితి లేదు..**

రెండో ధిక్కరణ కేసు విచారణ సందర్భంగా.. పిటిషనర్ ఆస్తిలోకి హైడ్రా అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవేశించబోరని స్టాండింగ్ కౌన్సిల్ ద్వారా కోర్టుకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఆ హామీని ఉల్లంఘించి మళ్లీ అదే చర్యలకు పాల్పడటం ఉద్దేశపూర్వక ధిక్కరణకు నిదర్శనం. ఇది సాధారణ తప్పిదం కాదు. కోర్టు ఆదేశాలు తెలిసీ ధిక్కరించిన చర్యగా పరిగణించాల్సి వస్తుంది..' అని న్యాయమూర్తి పేర్కొన్నారు. రంగనాథ్ దాఖలు చేసిన క్షమాపణ అఫిడవిట్‌ను జడ్జి పరిశీలించారు. 'నిజమైన క్షమాపణ అంటే పశ్చాత్తాపంతో వెంటనే చెప్పేది. కోర్టు శిక్ష విధించబోతోందని తెలిసిన తర్వాత చెప్పే క్షమాపణకు విలువ ఉండదు. అది పశ్చాత్తాపం కాదు. శిక్ష నుంచి తప్పించుకోవడానికి చేసే ప్రయత్నం మాత్రమే..' అని వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పులను ఉటంకించారు. ఆ క్షమాపణను అంగీకరించే పరిస్థితి లేదన్నారు. పరిపాలనకు ఇచ్చే అధికారాలు ఎంత గొప్పవో, వాటిని దుర్వినియోగం చేస్తే అంతే ప్రమాదకరంగా మారతాయని స్పష్టం చేశారు. పక్షపాతంతో వినియోగిస్తే రాష్ట్ర ప్రజల హక్కులపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

**అసాధారణ పరిస్థితుల్లో అసాధారణ సూచన**

కోర్టు ఆదేశాల వరుస ఉల్లంఘన, హామీలను పాటించకపోవడం, ధిక్కరణ కేసులు పెరుగుతుండటం లాంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న తర్వాత హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగడం సముచితం కాదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. 'గతంలో ఎన్నిసార్లు హెచ్చరించినా మార్పు కనిపించని అధికారిని కొనసాగిస్తే.. చట్టబద్ధ పాలన ప్రమాదంలో పడుతుంది. ఈ నేపథ్యంలో రంగనాథ్‌ను తొలగించి, మరొకరిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని సీఎస్‌కు సూచిస్తున్నాం. అసాధారణ పరిస్థితుల్లో ఇలాంటి అసాధారణ సూచన చేయాల్సి వస్తోంది. హైకోర్టుకు ఆర్టికల్ 215తో పాటు ధిక్కరణ చట్ట ప్రకారం ధిక్కారంపై చర్యలు తీసుకునే అధికారం ఉంది. ప్రజా ఆస్తుల రక్షణ ప్రాధాన్యమే అయినా.. అది చట్టబద్ధంగానే జరగాలి. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ అధికారులు చేపట్టిన చర్యలతో ప్రభుత్వం లేదా పౌరులకు నష్టం జరిగితే, దాన్ని ప్రభుత్వ ఖజానాపై మోపకుండా, బాధ్యులైన అధికారుల వ్యక్తిగత బాధ్యతగా పరిగణించాలి..' అని న్యాయమూర్తి తన ఉత్తర్వుల్లో వెల్లడించారు.

## డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి..

కలెక్టర్ కుమార్ దీపక్




**బెల్లంపల్లి,జులై 27(సూర్యరేఖ)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.సోమవారం బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన తహశీల్దార్ కృష్ణతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి ,అర్హమైన వాటిని ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం సాధాబైన, భూభారతి, రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ, పరిష్కార ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు పారదర్శకంగా,వేగవంతంగా సేవలు అందించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## తెలంగాణకు 13వ స్థానం

-మొదటిపేజీ తరువాయి

తమిళనాడు (53.3), ఒడిశా (52.4), మధ్యప్రదేశ్ (48.9) ఉండగా, ఆంధ్రప్రదేశ్ (48.7), కర్ణాటక (48.7), రాజస్తాన్ (48.1), ఛత్తీస్‌గఢ్ (47.5 మార్కులు) రాష్ట్రాలు తెలంగాణ కంటే ముందు వరుసలో నిలిచాయి. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతపై ఆరు కేటగిరీల్లో పరిశీలన జరిపిన అనంతరం నీతి ఆయోగ్ ఈ మేరకు ర్యాంకులు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన కొన్ని అంశాలు తెలంగాణకు సానుకూలంగా ఉండగా, మరికొన్ని ప్రతికూలంగా ఉన్నాయని ఈ నివేదిక వెల్లడించడం గమనార్హం.

**టీఎస్--ఐపాస్‌కు గుర్తింపు**

పెట్టుబడులకు వివిధ రాష్ట్రాల్లో అనుకూలత విషయంలో పలు అంశాల్లో నీతి ఆయోగ్ అధ్యయనం చేసింది. మొత్తం 84 సూచికల్లో 1,850 మంది పెట్టుబడిదారుల అభిప్రాయాలు, 165 భాగస్వామ్య సంస్థల సూచనలను పరిగణనలోకి తీసుకుంది. దీంతో పాటు కీలకమైన మౌలిక వసతుల కల్పన, వ్యాపార అనుకూల వాతావరణం, వనరులు, ప్రభుత్వ విధానాలు, సౌలభ్యాలు, ఆర్థిక ఆరోగ్యం, సంస్థాగత వ్యవస్థ, పర్యావరణ స్థిరత్వం వంటి సూచికల్లో పాయింట్లు కేటాయించింది. ప్రభుత్వ విధానాలు, వ్యాపార అనుకూల పరిస్థితులు, ఆర్థిక ఆరోగ్యం కేటగిరీల్లో ఈ నివేదిక తెలంగాణకు మంచి మార్కులు ఇచ్చింది. దేశంలోనే అత్యంత సమర్థవంతమైన సింగిల్ విండో వ్యవస్థల్లో టీఎస్--ఐపాస్ ఒకటిగా ఈ నివేదిక గుర్తించింది. దక్షిణ మధ్య రైల్వే కేంద్రంగా ఉండటం, కాజీపేట, సనత్‌నగర్ ప్రాంతాల్లో సరుకు రవాణా సామర్థ్యం పెరగడం వల్ల పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని తెలిపింది.

**సేవా రంగం ప్రధాన బలం**

రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో సేవారంగం ప్రధాన బలంగా నిలుస్తోందని, తెలంగాణలో తలసరి జీఎస్‌డీపీ రూ.2,17,801గా ఉండగా, పరిశ్రమల వాటా 22.5 శాతం, సేవారంగం వాటా 69.3 శాతంగా నమోదైందని, 3.03 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించిందని, ఔషధాలు, మెడిసినల్ కెమికల్స్, బయోటెక్ రంగాలు తెలంగాణ ప్రధాన పరిశ్రమలుగా ఉన్నాయని పేర్కొంది. తెలంగాణకు పారిశ్రామిక బలాలతో పాటు బలహీనతలు కూడా ఉన్నాయని, సంస్థాగత వాతావరణం, మౌలిక సదుపాయాల కల్పన విభాగాల్లో రాష్ట్రం మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని నివేదిక సూచించింది. విరివిగా భూముల లభ్యత ఉన్నా 2022 నాటికే సైబర్, ఆర్థిక నేరాలతో ప్రతికూల వాతావరణం ఏర్పడిందని తెలిపింది. పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారడం, సంస్థల సామర్థ్యాన్ని పెంచడం, ప్రభుత్వ సేవల నాణ్యతను మరింత బలోపేతం చేయడం ద్వారా పెట్టుబడులను ఇంకా పెద్దఎత్తున ఆకర్షించే అవకాశం ఉందని కూడా విశ్లేషించింది.

## 'మరి రేవంత్ రాజీనామా చేయరా?'

**ఢిల్లీ:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మరోసారి ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ విద్యాశాఖ మంత్రిగా ఉండగానే టెన్త్ క్లాస్ పేపర్ లీక్ అయ్యిందని, మరి నీతులు మాట్లాడుతున్న ఆయన ఎందుకు రాజీనామా చేయరని ప్రశ్నించారు. ముందు సీఎం రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ నుంచి మీడియాతో మాట్లాడిన కిషన్‌రెడ్డి.. దేశ హితం కోసం ఏ వ్యవస్థ వచ్చినా తప్పులేదని, దేశానికి నష్టం చేసే వ్యవస్థ మాత్రం ఉండకూడదన్నారు. నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్స్ట్ అని అన్నారు. దేశం డిజిటల్ చెల్లింపుల్లో అగ్రస్థానంలో ఉందన్నారాయన. తాము అధికారంలోకి వస్తే తెలంగాణలో చాలా మార్పులు వస్తాయన్నారు కిషన్‌రెడ్డి. తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరగబోతున్నాయని, భవిష్యత్తులో ప్రధాని ,హోంమంత్రి అందరూ నేతలు తెలంగాణలో పర్యటిస్తారన్నారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కి భూమి పూజ చేయాలని, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ప్లానింగ్ జరుతుందన్నారు.

## నిమ్స్‌లో బ్రెయిన్ స్టిమ్యూలేషన్ సర్జరీ

## 2 గంటల్లోనే శస్త్ర చికిత్స

పార్కిన్సన్స్, వణుకు, మూత్రాశయ నరాల వ్యాధులకు నిమ్స్?లో అధునాతన శస్త్ర అందుబాటులోకి వచ్చాయి. కార్పొరేట్?లో రూ.లక్షలు ఖర్చు అయ్యే ఈ చికిత్సలను ఆరోగ్యశ్రీలో ఉచితంగా సాధారణ రోగులకు అతి తక్కువ ఖర్చు చేస్తున్నారు. గతంలో 5-6 గంటలు పట్టే సంక్లిష్టమైన డీప్? బ్రెయిన్? స్టిమ్యూలేషన్ (డీబీఎస్) చికిత్సను 1-2 గంటల్లోనే విజయవంతంగా పూర్తి చేసే విధానం అందుబాటులోకి తెచ్చినట్లు న్యూరోసర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా.వై.వంశీకృష్ణ తెలిపారు. వీటితో పాటు ఎసెన్షియల్ ట్రెమర్ అంటే చేతులు, శరీరం వణకడం, డిస్టోనియా వంటి మూవ్?వెంట్? డిజార్డర్లతో బాధపడే రోగులకు అతితక్కువ సమయంలో డీబీఎస్ చేస్తున్నట్లు తెలిపారు.

ఇంతకముందు ఆపరేషన్ సమయంలో మెదడు నరాల స్పందనను గమనించడానికి రోగిని స్పృహలోనే ఉంచి, స్థానిక మత్తు ఇచ్చి గంటల తరబడి సర్జరీ చేసేవారు. ఇలా చేయడంతో రోగులు నరకం అనుభవించే వారు. లండన్?లో శిక్షణ పొందిన నిమ్స్? న్యూరాలజీ బృందం జనరల్? అనస్థిషియా ఇచ్చి నొప్పి, ఆందోళన లేకుండా అతి తక్కువ సమయంలో పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. శస్త్రచికిత్సకు ముందే అత్యాధునిక ఇమేజింగ్? సాయంతో బ్రెయిన్‌లోని నిర్దిష్ట భాగాలను డిజిటల్‌గా మ్యాపింగ్ చేసి, పక్కా ప్రణాళికతో వ్యాధికి కారణమైన నరాలను స్తంభింపజేస్తారు.

# తప్పుడు ఆరోపణలపై పరువు నష్టం కేసులు తప్పవు"..జెన్న రాజు హెచ్చరిక

**తప్పుడు ఆరోపణలతో బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదు..**

**బెల్ట్ షాపుల పై నోరు మెదపని అఖిలపక్షం రాజకీయ నాయకులు..**

**నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరిపై త్వరలో పరువు నష్టం కేసు నమోదు వేస్తా..**



**బోడుప్పల్,జూలై27(సూర్యరేఖ)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జెన్న రాజు, సోమవారం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ...కొంతమంది రాజకీయ నాయకులు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ గత నెల కింద గొడవ జరిగిందని దానికి నాకు సంబంధం ఉందని నోటికొచ్చినట్లు,మాట్లాడుతూ.. రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారు.నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పోలీసులపై ఒత్తిడి చేసి కుట్రతో నాపై కేసు నమోదు చేయించారన్నారు. ఆదివారం దేవేందర్ నగర్ కాలనీలో అఖిలపక్షం పేరుతో సమావేశం ఏర్పాటు చేసి వివిధ పార్టీల నాయకులను పిలిపించి,నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరిపై త్వరలో పరువు నష్టం కేసు నమోదు వేస్తా అని అన్నారు.నేను మా తమ్ముడు గొడవలో లేను అని గత నెల క్రిందనే పత్రిక సమావేశంలో తెలపడం జరిగింది.అయినా కొంతమంది బోడుప్పల్ రాజకీయ నాయకులు కుట్రతో,నా ఎదుగుదలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారు.గొడవ జరగడానికి కారణం ఒక 65సంవత్సరాలు వృద్ధుడు యాకయ్య,గృహప్రవేశం ఇంటి యజమానితో గొడవ ఎందుకు వచ్చిందో ఒక్క రాజకీయ నాయకుడు ఇప్పటివరకు నిజాయితీగా చెప్పలేదు.ఆ వృద్ధుడిపై దాడి జరిగిన సంఘటన కొంతమంది మహిళలు మీడియా ద్వారా కూడా ప్రకటించినారు.ఆ వృద్ధుడు గృహప్రవేశం ఇంటి యజమానిని తిట్టిన సిసి ఫొటోస్ ఎందుకు బయటకు పెట్టడం లేదు.వృద్ధుడిపై దాడి జరిగిన సిసి ఫొటోస్ వీడియోలు,ఎందుకు బయట పెట్టకుండా బెల్ట్ షాప్ యజమాని విష్ణుగౌడ్,రాజకీయం చేస్తూ, తప్పుడు ఆరోపణలు సృష్టించి,నిజం బయటపడితే బెల్ట్ షాప్ పై కేసు నమోదు అవుతుంది.దేవేందర్ నగర్ లో అఖిలపక్షం పేరుతో సమావేశం ఏర్పాటు చేసి ఇక్కడికి వచ్చిన రాజకీయ నాయకులు గతంలో దాడులు చేయలేదా,వాటి యొక్క వివరాలు నా దగ్గర ఉన్నాయి,కబ్జాలు చేసి అమ్ముకున్న పత్రాలు కూడా ఉన్నాయి,ఇక్కడికి వచ్చి పేద ప్రజల ముందు ఏమి ఎరగనట్టు నిజాయితీగా ఉన్నట్టు,వారిపై ఎలాంటి కేసులు లేనట్లు,నోటికొచ్చినట్లు మాట్లాడుతే...బెదిరిస్తే భయపడే ప్రసక్తేలేదని , త్వరలో మీ బండారమంతా మీ అవినీతి అంతా బయట పెట్టి తేల్చుకుంటా,అని అన్నారు.అఖిలపక్షం సమావేశంలో దేవేందర్ నగర్ కాలనీలోని నివసించే ప్రజలు లేరు.ఒక పదిమంది,తప్ప,బోడుప్పల్ లోని మిగతా కాలనీ వాళ్ళంతా రావడం జరిగింది.ఇక్కడ గల్లీకో బెల్ట్ షాపు ఉన్న సంగతి ప్రతి రాజకీయ నాయకునికి తెలుసు గొడవ ఎందుకు వచ్చింది..?ఆ సమస్య ఎత్తడం లేదు.విష్ణు గౌడ్,రిపోర్టర్ కాదు ఒక బెల్ట్ షాపు నడుపుకునే యజమాని,ఆ విషయం ప్రతి రాజకీయ నాయకునికి తెలిసిన అయినా,నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.ఎందుకంటే ఇక్కడ కొంతమందికి గతంలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లుతో కొనుక్కున్నవారు.వారి యొక్క స్థలాలను, బోడుప్పల్ కు సంబంధించిన కొంతమంది రాజకీయ నాయకులు వాటిని తప్పుడు సంతకాలతో నోటరీ ద్వారా మళ్లీ అమ్ముకొని సొమ్ము చేస్తూంటారు. గతంలో కొనుక్కున్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ యజమానులు,నా దగ్గరికి వచ్చి ఇండ్లు కట్టియమని అడుగుతే వారి యొక్క స్థలంలో ఇండ్లు నిర్మించడం జరిగింది.బోడుప్పల్ రాజకీయ నాయకులు వాళ్లు చేసిన నోటరీ కొనుక్కున్నవారు.స్థలం దగ్గరికి రానివ్వకుండా వెళ్లగొట్టడంతో,ఈ బోడుప్పల్ రాజకీయ నాయకులు కొంతమంది,నాపై కక్ష కట్టినా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఈ ఆరోపణలు చేస్తున్నారు.త్వరలో ఆధారాలతో వీరి బండారం బయటపెడతామని వెల్లడించారు.

# నీట్ ప్రశ్నపత్రం లీకేజీతో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళి




**రాజేంద్రనగర్,జులై27(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ మండల కమ్యూనిస్టు పార్టీ,అఖిలభారత యువజన సమైక్య,అఖిలభారత విద్యార్థి సమైక్య,భారత జాతీయ మహిళా సమాఖ్య మండల కమిటీల ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళులర్పిస్తూ సంతాప కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర నియంత్రణ సంఘం సభ్యుడు పుస్తకాల నర్సింగ్‌రావు పాల్గొని నివాళులర్పించారు.అనంతరం పుస్తకాల నర్సింగ్‌రావు,మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ...నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటనతో మృతుల కుటుంబాలు తీవ్ర వేదనకు గురయ్యాయని అన్నారు.ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు పెద్దఎత్తున ఉద్యమం చేపట్టినా,వారిపై లాఠీచార్జీ చేయడమే తప్ప సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తున్న విద్యార్థులపై పోలీసుల దాడులు ఖండనీయమని పేర్కొన్నారు.విద్యార్థుల ఉద్యమ ఫలితంగానే కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని,ఇది ప్రజాస్వామ్యం,విద్యార్థి ఉద్యమం సాధించిన విజయమని తెలిపారు.నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని,ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జీకి పాల్పడిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు జే ఆనంద్‌గౌడ్,మండల సహాయ కార్యదర్శి జే విజయనంద్‌గౌడ్,కుల ప్రముఖులు పసుపుల జయరాం, పసుపుల సుదర్శన్,భారత జాతీయ మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు కన్నగారి లక్ష్మి,మండల కార్యదర్శి మునీశ్వరి,కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎండి సలీం,మండల కార్యదర్శి సయ్యద్ ఖాజా,మండల కార్యాలయ కార్యదర్శి జి సత్యం,శాఖ కార్యదర్శులు సిహెచ్ నర్సిరెడ్డి,కృష్ణ, లింగారెడ్డి,రాంరెడ్డి,జె. సదానంద్‌గౌడ్, పాండు,సాబీర్ హుస్సేన్,భాయ్, వాణి,యువజన సమైక్య నాయకులు రాణి,నవీన్,ప్రభాకర్,మహిళా సమాఖ్య నాయకులు మౌనిక,జ్యోతి, సునీత,ఊర్మిళ, బుజ్జి,జిలాని,కైలాసమ్మ, గంగారం, నాగార్జున చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని రక్షించాలి..

**కౌన్సిలర్ సౌజన్య**




**బెల్లంపల్లి,జులై27(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాదారులు అక్రమంగా ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారని కౌన్సిలర్ సౌజన్య ఆరోపించారు.ఈ విషయమై సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజ్‌కు వినతిపత్రం అందజేశారు.కబ్జాదారులు భూమిలో సరిహద్దులు ఏర్పాటు చేసుకుని ఆక్రమణలకు పాల్పడుతున్నారని,దీనివల్ల ప్రభుత్వ ఆస్తికి నష్టం వాటిల్లడంతో పాటు వార్డు అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతోందని తెలిపారు.అక్రమ ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూమిని పరిరక్షించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన సబ్ కలెక్టర్ మనోజ్ వెంటనే స్పందించి, ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని తహశీల్దార్ (ఎమ్మార్వో)కు ఆదేశాలు జారీ చేశారు.విచారణలో అక్రమాలు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## అర్హతలకు మించి వైద్య సేవలు అందిస్తే కఠిన చర్యలు..

**డీఎంహెచ్ఓ డాక్టర్ రవిరాథోడ్**

**మరిపెడలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సీజ్..**





**మరిపెడ,జూలై 27(సూర్యరేఖ)** అర్హతలకు మించి వైద్య సేవలు అందించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ హెచ్చరించారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఫస్ట్ ఎయిడ్ సెంటర్లపై సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా అనుమతులకు మించి వైద్య సేవలు అందిస్తున్న ఓ ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేశారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ రవిరాథోడ్ మాట్లాడుతూ...అర్హతలు,అనుమతులు లేకుండా లేదా అనుమతించిన పరిధిని దాటి వైద్య సేవలు అందించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు .జిల్లాలోని ప్రైవేట్ క్లినిక్‌లు,ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు,ఇతర వైద్య సంస్థలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, అనుమతుల మేరకే వైద్య సేవలు అందించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని,అక్రమ వైద్య సేవలు నిర్వహిస్తున్నట్లు తేలితే సీజ్ చేయడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు కూడా అర్హత కలిగిన వైద్యులను మాత్రమే సంప్రదించి చికిత్స పొందాలని,అనుమానాస్పదంగా వైద్య సేవలు అందిస్తున్న కేంద్రాల గురించి వైద్య ఆరోగ్యశాఖకు సమాచారం అందించాలని డీఎంహెచ్ఓ కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం..

**కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



**రంగారెడ్డి జిల్లా,జూలై27(సూర్యరేఖ)** ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు. ఈకార్యక్రమంలో మొత్తం136ఫిర్యాదులు అందాయి. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేసే వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు.అందిన ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించినవి54కాగా,ఇతర శాఖలకు సంబంధించినవి 82ఉన్నాయి. మొత్తంగా136దరఖాస్తులు స్వీకరించారు .కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి,కిరణ్మయి,జిల్లా రెవెన్యూ అధికారి శారద,వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యదర్శిగా తోట శ్రీనివాస్



**మంచిర్యాల,జూలై27(సూర్యరేఖ)** సమాచార హక్కుచట్టం--2005 పరిరక్షణ, పారదర్శక పాలన, జవాబుదారీతనం,అవినీతి నిర్మూలన లక్ష్యాలతో పనిచేస్తున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యదర్శిగా తోట శ్రీనివాస్‌ను నియమించారు.ఈ మేరకు సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ,రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో తోట శ్రీనివాస్‌ను జాతీయ కార్యదర్శిగా ఎన్నుకుని నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ.... సమాచార హక్కుఉద్యమాన్ని దేశవ్యాప్తంగా మరింత బలోపేతం చేయడంలో తోట శ్రీనివాస్ సేవలు కీలకంగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచడంతో పాటు పారదర్శక పాలన కోసం ఆయన సమర్థవంతంగా పనిచేస్తారని తెలిపారు .నూతన బాధ్యతలు స్వీకరించిన తోట శ్రీనివాస్ మాట్లాడుతూ...సంస్థ ఆశయాలకు అనుగుణంగా సమాచార హక్కుచట్టం అమలు, ప్రజల్లో చైతన్యం పెంపు,అవినీతి నిరోధం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,జాతీయ సహాయ కార్యదర్శి అన్నవరం సందీప్ రెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్, రాష్ట్ర కో-కన్వీనర్ గడప కృష్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాష్ పటేల్,అరవింద్ స్వామి,రాష్ట్ర కార్యదర్శులు రావుల నవీన్ కుమార్,కేడెల ప్రసాద్,మడుపు వేణుగోపాల్ రావు,రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఏ. శ్రీకాంత్ రెడ్డి,శివకుమార్ గౌడ్,అశోక్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గుడ్డేటి ప్రవీణ్,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము అశోక్,నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు మంద సాయిబాబు,తదితర జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా పుప్పాల వెంకటేశ్వర్లు నియామకం..

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందిన పుప్పాల వెంకటేశ్వర్లు





**చిలుకానగర్,జూలై27(సూర్యరేఖ)**మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమితులైన పుప్పాల వెంకటేశ్వర్లు,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే,మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా పుప్పాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు.మల్కాజిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేంద్ర ,బిజెపి తెలంగాణ అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు , మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శేఖర్ యాదవ్,నా తోటి సహచార ఓబీసీ మోర్చా కమిటీ మెంబర్స్ కి,ఉప్పల్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు పుప్పాల వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు.నన్ను నమ్మి నాకు పార్టీ ఇచ్చినా ఈ బాధ్యతను తూచా తప్పకుండా నిర్వహిస్తానని పార్టీ ఇచ్చిన ఆదేశానుసారం ముందుకు " వెళ్తానని చెప్పారు,ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పలుగుల యాదగిరి,ఆకుల ఆంజనేయులు, అజయ్ గుప్తా,నల్లు పురుషోత్తంరెడ్డి, అశోక్ రెడ్డి,నాగు నరసింహ,పలుగుల వెంకటేష్, బిక్షపతి,శ్రీనివాస్ చారి,తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు..

ప్రత్యామ్నాయ పంటల సాగుపై జిల్లా వ్యవసాయ అధికారి సూచనలు..



**మందమర్రి,జూలై 27(సూర్యరేఖ)** వాతావరణ మార్పులు,ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఈ.సురేఖ సూచించారు. సోమవారం మందమర్రి మండలంలోని సండ్రోన్‌పల్లి రైతు వేదికలో నిర్వహించిన"రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు"కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున చెరువుల కింద వరి సాగు చేయకుండా కంది, మినుము,పెసర,నువ్వులు, జొన్న వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని సూచించారు.పంటల వైవిధ్యీకరణ ద్వారా వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించడంతో పాటు రైతుల ఆదాయం స్థిరంగా ఉంటుందని వివరించారు.రైతు వేదికల ద్వారా తెలంగాణ స్టేట్ సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కంది,పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అలాగే ఎరువుల సమర్థ వినియోగం,దశలవారీగా ఎరువులు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, నానో యూరియా,నానో డి.ఏ.పీ.వినియోగంపై రైతులకు వివరించారు. ఎరువుల డీలర్లు గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్పీ)కంటే ఎక్కువ ధరలకు ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కిరణ్మయి,ఏఈవోలు కనకరాజు,రాజశేఖర్, శంకర్‌పల్లి సర్పంచ్ వెంకటేష్,ఉపసర్పంచ్ మణితేజ, పొన్నారం సర్పంచ్ మధు,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి..

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి,జిల్లా27(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా,బాధ్యతాయుతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 88దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. భూ సమస్యలు,రెవెన్యూ,సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపాధి,ఇతర శాఖలకు సంబంధించిన వినతులను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు,రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు),తహసీల్దార్లతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి,అందిన ప్రతి దరఖాస్తు పురోగతిని ఆరా తీశారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి,శాఖల వారీగా బాధ్యతాయుతం గా చర్యలు చేపట్టి, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా ప్రజలకు వేగవంతమైన,పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)విక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై.గిరి,జడ్పీ సీఈవో చందర్,డిప్యూటీ కలెక్టర్ రవితేజ,జిల్లా అధికారులు,ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ శ్రీనల్ల పోచమ్మతల్లి గట్టం ఊరేగింపులో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్



**రామంతాపూర్,జూలై27(సూర్యరేఖ)** ఆషాఢ మాసం బోనాల జాతర మహోత్సవాల సందర్భంగా రామంతాపూర్ గ్రామ సభ్యుల ఆధ్వర్యంలో టీవీ స్టూడియో శ్రీనల్లపోచమ్మ గుడి నుండి వైభవంగా నిర్వహించిన ఘటం ఊరేగింపు కార్యక్రమంలో యువ నాయకుడు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరుణ్ పటేల్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని,అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ మనపై ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు,మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘటం ఊరేగింపును అత్యంత వైభవంగా నిర్వహించారు.

## ఆటో కార్మిక సేవా సమితి ద్వితీయ వార్షికోత్సవం..

నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ..



**మందమర్రి,జూలై27(సూర్యరేఖ)** ఆటో కార్మిక సేవా సమితి ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న సమితి రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ మాట్లాడుతూ.. .సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందిస్తూ సమితికి అండగా నిలుస్తున్న ప్రతి డొనేటర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.సమాజ సేవలో భాగస్వాములైన దాతలను శాలువాలతో సన్మానించి అభినందించారు.అలాగే కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన సమితి సభ్యుల సేవలను ఆయన కొనియాడారు.కార్యక్రమం అనంతరం లబ్ధిదారులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సమితి వైస్ చైర్మన్ గంగిపెల్లి అంజి,కోశాధికారి గోశిక ప్రభాకర్, డైరెక్టర్లు సముద్రాల శ్రీనివాస్,ఎం.డి.ఇన్నూస్,నందిపాటి రవి, అడ్వైజర్ చొప్పరి లక్ష్మీనారాయణ, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పిట్టల రవి,శ్రీనివాస్,ఇంద్ర మల్లేష్, నారాయణతో పాటు డొనేటర్లు సకినాల శంకర్,పోల్ శ్రీనివాస్, పోతుగంటి తిరుపతి,నీరేటి శ్రీశైలం,బబ్బెర్ రవి,పట్నం వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ..




**మందమర్రి,జూలై27(సూర్యరేఖ)** ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మార్తా లావణ్య పుట్టినరోజును పురస్కరించుకుని నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన బోడ సారయ్య ప్లంబింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.ఇటీవల కిడ్నీ శస్త్రచికిత్స చేయించుకోవడంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది.ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు వెంటనే స్పందించారు.మార్తా లావణ్యను సంప్రదించి పరిస్థితిని వివరించగా,ఆమె తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించి బోడ సారయ్య కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్,ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్ మాట్లాడుతూ...ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు తమ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.సమాజంలో సహాయం అవసరమైన వారి వివరాలను తెలియజేస్తే తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.తన పుట్టినరోజును సమాజ సేవకు అంకితం చేసి ఈ కార్యక్రమానికి సహకరించిన మార్తా లావణ్యకు సొసైటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాటి రాజ్‌కుమార్,కార్యదర్శి గాండ్ల సంజీవ్,మండల అధ్యక్షుడు సకినాల శంకర్, ఎండి జావిద్ ఖాన్,పాషా,మామిడి అజయ్,పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా జాడి రాజ్‌కుమార్ ఎన్నిక..



**నెన్నెల,జులై26(సూర్యరేఖ)** నెన్నెల,గంగారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడి్గా కాంగ్రెస్ పార్టీకి చెందిన గంగారం గ్రామ సర్పంచ్ జాడి రాజ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షురాలిగా గుండ్ల సోమారం గ్రామ సర్పంచ్ సింగతి రాణి,ప్రధాన కార్యదర్శిగా కొనంపేట గ్రామ సర్పంచ్ జంజీరి సీతారాం, కార్యదర్శిగా నందులపల్లి గ్రామ సర్పంచ్ కామెర వనిత,కోశాధికారిగా మైలారం గ్రామ సర్పంచ్ గురునాథం సుమలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్,జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు బొమ్మెన హరీష్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేన్నోజి శంకరయ్య,నాయకులు గడ్డం సంబమూర్తి గౌడ్,ఠాగూర్ గజేందర్‌తో పాటు పలువురు సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు పాల్గొని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# తండాల్లో ఉచిత వైద్య శిబిరాలు..

## 155మందికి పరీక్షలు..ఉచితంగా మందుల పంపిణీ..

## వర్షాకాలంలో పరిశుభ్రత పాటించాలి..

## వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి





**మరిపెడ,జూలై27(సూర్యరేఖ)** మరిపెడ మండల పరిధిలోని తండాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సోమవారం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు.తానంచర్ల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోని అజ్మీరా తండా గ్రామపంచాయతీ,వీరారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోని దంటకుంట తండా గ్రామపంచాయతీల్లో మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఈ శిబిరాలు నిర్వహించారు.శిబిరాల్లో మొత్తం 155మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి,రక్తపోటు,మధుమేహం,జ్వరంతో బాధపడుతున్న వారికి అవసరమైన పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాలు నిర్వహించినట్లు డాక్టర్ రవి తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ...వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం,ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు.అలాగే కాచి చల్లార్చిన నీటినే తాగాలని,జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి,హెల్త్ సూపర్‌వైజర్ ఆచార్యులు,ఎంఎల్‌హెచ్‌పీ ఝాన్సీ,ఏఎన్‌ఎంలు రోజమణి,శ్రీలత,ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# 25వేల కిలోమీటర్ల బైక్ యాత్ర పూర్తి చేసిన మందమర్రి యువకుడు

## దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శనతో తెలుగు ట్రావెలర్ హరీష్‌కు విశేష ప్రశంసలు..

## స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా ఘనస్వాగతం








**మందమర్రి,జూలై27(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన యువకుడు, సింగరేణి శాంతిఖని గనిలో పంపు ఆపరేటర్‌గా పనిచేస్తున్న హరీష్ అరుదైన అఖిల భారత బైక్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.సాధారణ హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ మోటార్‌సైకిల్‌పై సుమారు 100రోజుల పాటు దేశవ్యాప్తంగా 25వేల కిలోమీటర్లకు పైగా ప్రయాణించి స్వగ్రామానికి చేరుకున్నారు.ఈ సాహస యాత్రలో భాగంగా హరీష్ దేశంలోని నాలుగు చార్‌ధామ్‌లు,12 జ్యోతిర్లింగాలు, 18శక్తిపీఠాలను దర్శించడంతో పాటు అనేక ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక కట్టడాలు,ప్రకృతి అందాలను సందర్శించారు.భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని దగ్గరగా అనుభవిస్తూ ప్రతి ప్రాంతంలోని విశేషాలను తన 'తెలుగు ట్రావెలర్ హరీష్' యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రేక్షకులతో పంచుకున్నారు.సాధారణ మోటార్‌సైకిల్‌పై ఇంతటి సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేయడం పట్ల స్థానికులు హరీష్‌ను అభినందిస్తున్నారు.లక్ష్యసాధనకు పట్టుదల,ధైర్యం ఉంటే అసాధ్యం అనేది ఏదీ లేదని ఆయన తన యాత్ర ద్వారా యువతకు సందేశం ఇచ్చారని పేర్కొంటున్నారు.యాత్ర ముగించుకుని మందమర్రికి చేరుకున్న హరీష్‌కు అభిమానులు, స్నేహితులు,స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి శాలువాతో సన్మానిస్తూ ఆయన సాధించిన విజయాన్ని కొనియాడారు. పలువురు ప్రజాప్రతినిధులు,సింగరేణి ఉద్యోగులు, సామాజికవేత్తలు హరీష్‌ను అభినందిస్తూ, మందమర్రికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఆయన భవిష్యత్తులో మరిన్ని సాహసయాత్రలు చేపట్టి మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.దేశాన్ని ప్రత్యక్షంగా సందర్శించి దాని సంస్కృతి,సంప్రదాయాలు,ఆధ్యాత్మిక వైభవాన్ని తెలుసుకోవాలనే ఆసక్తిని యువతలో పెంపొందించేలా హరీష్ చేసిన ఈ బైక్ యాత్ర ఆదర్శప్రాయంగానిలిచిందనిస్థానికులుఅభిప్రాయపడుతున్నారు.

## బీరప్పగడ్డ డివిజన్‌లో ప్రత్యేక ఓటరు జాబితా

### (సర్ ) కార్యక్రమాన్ని పరిశీలించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జూలై27(సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరానగర్ లోని సమీపంలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -- సర్ )కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక బీఎల్ఓలతో కలిసి ఓటరు నమోదు,సవరణలు,చిరునామా మార్పులు,కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను సమీక్షించారు.అనంతరం బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకిటి ఆగంరెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ,ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు.అర్హులైన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైతే సంబంధిత దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.అలాగే ఓటర్లకు అవసరమైన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని,ప్రతి అర్హ పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకిటి ఆగంరెడ్డి,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బొట్టు రాజేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులూ బజార్ జగన్నాథ్ గౌడ్,సందీప్ భూషణ్,జగదీష్ , మధుసూదన్,సుశీల,గీత, ప్రేమలత,ఈశ్వరి, ఫహీమ్, రాముగౌడ్,తూర్పాటి జంగయ్య,శ్రవణ్, సుబ్బారావు, రమేష్ గౌడ్, సోను గౌడ్, శ్రవంతి, శ్రీలత, టైలర్ సీను,టైలర్ బాలు,సాయిలు,గవ్వల సంతోష్,రాములుగౌడ్,దుర్గా,ఎడ్ల అంజయ్య,శరత్, శంకర్,నరేష్,శ్రీకాంత్ రెడ్డి,కాశీ,వంశీ,బబ్లూ,బన్నీ ,బేడా బుడగ జంగాల బస్తి ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా డా.రాధామోహన్ మేకల నియామకం..

### మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని హామీ..




**ఉప్పల్,జూలై27(సూర్యరేఖ)** తెలంగాణలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కార్యకలాపాలు నిర్వహిస్తున్న తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా డా.రాధామోహన్ మేకలను నియమించినట్లు సంస్థ చైర్‌పర్సన్ డా.వ్యాసభట్ శ్రీవాణి చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా హబ్సిగూడలోని రాష్ట్ర కార్యాలయంలో ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు.నియామకం అనంతరం డా.రాధామోహన్ మేకల మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్‌పర్సన్ డా.వ్యాసభట్ శ్రీవాణి చౌదరి,తన నియామకానికి కృషి చేసిన తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.సత్యనారాయణ దేవరకొండకు కృతజ్ఞతలు తెలిపారు.మానవ హక్కుల పరిరక్షణ కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని,హక్కులు ఉల్లంఘనకు గురైన బాధితులకు అండగా నిలిచి న్యాయం జరిగేలా నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు.సంస్థ అభివృద్ధికి సమర్థవంతంగా సేవలందిస్తూ,ఎక్కడైనా మానవ హక్కులు భంగం కలిగితే తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ తరఫున గట్టిగా స్పందిస్తామని తెలిపారు.ఈ బాధ్యత తనపై మరింత సామాజిక బాధ్యతను పెంచిందని అన్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు,స్థానిక ప్రముఖులు,సామాజిక కార్యకర్తలు డా.రాధామోహన్ మేకలను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఢిల్లీలో టీడబ్ల్యూజేఎఫ్ ధర్నా

### జంతర్‌మంతర్‌లో "ఛలో పార్లమెంట్" కార్యక్రమం నిర్వహణ




**మంచిర్యాల,జూలై27(సూర్యరేఖ)** దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన"ఛలో పార్లమెంట్" పిలుపుతో తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి పాత్రికేయులు ఢిల్లీకి చేరుకుని ఆందోళనలో పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు,ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ జర్నలిస్టులు జాతీయ స్థాయిలో సమస్యలపై పోరాటం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల కోసం టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.ధర్నా అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు వినతిపత్రాలు అందజేశారు.జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌ల పునరుద్ధరణ,పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు,జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావడం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు,జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీంకోర్టు తీర్పు పునఃసమీక్ష వంటి కీలక డిమాండ్లను అందులో ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్,సభ్యులు మాన్విక మిశ్రా,టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు బండి విజయ్‌కుమార్,రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుదుతాడి బాపురావు,కే.రమాదేవి,జగదీశ్వర్, పద్మనాభరావు తదితరులతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు,పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు అవగాహన సదస్సు..





**మందమర్రి,జూలై27(సూర్యరేఖ)** సీజనల్ వ్యాధుల నివారణ,ప్రాథమిక చికిత్స, ఆధునిక వైద్య విధానాలపై ఆర్ఎంపీ,పీఎంపీ వైద్యులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ఆధ్వర్యంలో సోమవారం మందమర్రి ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంఘ భవనంలో కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్(సీఎంఈ)కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా పాల్గొన్న డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయసుప్రజ సీజనల్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు,ప్రాథమిక చికిత్సలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆధునిక వైద్య విధానాలపై వివరించారు.అలాగే సంస్థ తయారు చేస్తున్న ఔషధాల నాణ్యత,వినియోగం,ప్రభావంపై కూడా వైద్యులకు అవగాహన కల్పించారు .గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ,పీఎంపీ వైద్యులకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉంటాయని పాల్గొన్న వైద్యులు పేర్కొన్నారు.మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు తొలి వైద్య సేవలు అందించే వైద్యుల నైపుణ్యాన్ని మరింత మెరుగు పరచడంలో ఇలాంటి సదస్సులు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ యాజమాన్యానికి,డాక్టర్ జయసుప్రజకు మందమర్రి ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదాసు శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు గోనె గోవర్ధన్,గౌరవ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి అడ్డూరి సాంబమూర్తి,కోశాధికారి వేముల నరసయ్య, ఉపాధ్యక్షులు గాజుల శంకర్,చింతల పోశం, పానుగంటి పరమాత్మ,నర్సింగోజు తిరుపతి,గోనె సత్యం,మతినికాన్,విజయ్ శర్మ,ఎస్.కె. ఖాన్,గోనె శ్రీనివాస్,తిప్పని శ్రీనివాస్ తో పాటు పలువురు ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావివ్వొద్దు..





**ప్రజా సమస్యల పరిష్కారమే అధికారుల ప్రధాన లక్ష్యంగా ఉండాలి..**

**అధికారులతో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్**

**శంషాబాద్,జులై27(సూర్యరేఖ)** శంషాబాద్ మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో ఆదివారం అభివృద్ధి పనులు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక ప్రగతి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సవివరంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మండలంలోని గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.తాగునీరు,రోడ్లు,విద్యుత్,పారిశుద్ధ్యం,డ్రైనేజీ,విద్య,ఆరోగ్య రంగాలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా పారదర్శకంగా,సమయపాలనతో సేవలు అందించాలని కోరారు.ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తవుతాయని పేర్కొన్నారు.మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని,నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను సానుకూల దృక్పథంతో పరిశీలించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు,మండల పరిధిలోని గ్రామపంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,ప్రజాప్రతినిధులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తల్లి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం


**పేదలు,కార్మికులకు అన్నదానం నిర్వహించిన అన్నెపు ప్రభు ముదిరాజ్**





**శంషాబాద్,జులై27(సూర్యరేఖ)** తల్లి ప్రేమకు ప్రత్యామ్నాయం లేదని,అమ్మ లేని లోటును ఎవరూ భర్తీ చేయలేరని సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నెపు ప్రభు ముదిరాజ్ అన్నారు.తన తల్లి11వ వర్ధంతి సందర్భంగా శంషాబాద్ పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద పేదలు,కార్మికుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నెపు ప్రభుముదిరాజ్ మాట్లాడుతూ...తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.తన తల్లి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం ద్వారా వారి ఆశీస్సులు పొందవచ్చని తెలిపారు.అన్నదానం మహాదానమని,ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నర్రగిరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాచమల్ల యాదగిరి,ఇండిగో ఎయిర్‌లైన్స్ మేనేజర్ అరుణ్ ముదిరాజ్, సుదర్శన్,గిలకరాజు,సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ కార్మికులు సతీష్ ముదిరాజ్,లింగం యాదవ్,రాజు గౌడ్,మల్లేష్,స్నేహితులు విజయ్,శ్రీనివాస్ చారి,దేవేందర్, శైలేందర్, మల్లేష్,రవి,సురేందర్,రాజు యాదవ్,ఉదయ్ కుమార్,కుంభోజు ప్రవీణ్,బంధుమిత్రులు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో గెస్ట్ పొలిటికల్ సైన్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం..





**బెల్లంపల్లి,జూలై27(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో2026--27 విద్యా సంవత్సరానికి గాను గెస్ట్ పొలిటికల్ సైన్స్ లెక్చరర్ పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.డిగ్రీ బి.ఎ.ఆనర్స్, పీజీ ఎం.ఏ.పొలిటికల్ సైన్స్ ఇంగ్లీష్ మీడియం తరగతులకు బోధించేందుకు ఇంగ్లీష్ మీడియం విద్యా నేపథ్యం కలిగిన అభ్యర్థులు ఈనెల 29వ తేదీ సాయంత్రం 4గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.సంబంధిత సబ్జెక్టులో 55శాతం మార్కులు (ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు 50శాతం) సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.పీహెచ్‌డీ,నెట్,సెట్ అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందని,కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ,డెమోలను మంచిర్యాల ప్రభుత్వ ఐడీ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తామని,తేదీలను అనంతరం అభ్యర్థులకు తెలియజేస్తామని వెల్లడించారు.అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరిన ప్రిన్సిపాల్,మరిన్ని వివరాలకు 9959 269975 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## మున్సిపల్ కార్మికులకు సెలవులు అమలు చేయాలి..

**గ్రేటర్ స్పెషల్ కమిషనర్ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్..**

**ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**



**రాజేంద్రనగర్,జులై27(సూర్యరేఖ)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పనిచేస్తు న్న మున్సిపల్ కార్మికులకు స్పెషల్ కమిషనర్ జారీ చేసిన సెలవుల ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ వనంపల్లి జైపాల్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.మద్దిలేటి ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతోకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగా సాధించు కున్న హక్కులను అమలు చేయాలని కోరారు.గ్రేటర్ స్పెషల్ కమిషనర్ గత జూన్ 19 జారీ చేసిన సర్క్యులర్ నెం.1906/ ఎల్‌డబ్ల్యూఎస్ /బి1/జీహెచ్‌ఎంసీ/2026-256 ప్రకారం 15 క్యాజువల్ సెలవులు,8 పండుగ సెలవులు,మహిళా కార్మికులకు 120 రోజుల ప్రసూతి సెలవుల ను అమలు చేయాలని అన్ని జోనల్ కమిషనర్లు,డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.వినతిపత్రంపై స్పందించిన జోనల్ కమిషనర్ వికాస్ మహతో,స్పెషల్ కమిషనర్ ఆదేశాల మేరకు కార్మికులకు కల్పించాల్సిన సెలవులను తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూ సీ ఎల్‌బీనగర్ జోన్ అధ్యక్షుడు బి.రాములు, సుఖమ్మ, జ్యోతి, కొమురమ్మ తోపాటు పలువురు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## “సర్”ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి..

**కాంగ్రెస్ శ్రేణులకు మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపు**



**ఉప్పల్,జూలై27 (సూర్యరేఖ)** సర్ ప్రక్రియ సాఫీగా,వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ సత్యనగర వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సోమవారం పరిశీలించారు.నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు.బీఎల్‌ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల దేవిరెడ్డి,కాటేపల్లి విజయ్ కుమార్, కుశంగళ సతీష్ ముదిరాజ్,ఈగ రాజేష్,పోగుల నర్సింహారెడ్డి,రామోజు సత్యనారాయణ, పోగుల సజీవ రెడ్డి,బొర్ర రాజు,సుప్రీత్,వెంకటేష్ సెట్,నోముల సురేష్, బోడిగే మల్లేష్,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,కుయ్యాలా శ్రీనివాస్ మరియు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఆగస్టు3న కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి:

డీహెచ్‌పీఎస్

**బెల్లంపల్లి,జూలై27(సూర్యరేఖ)** దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో ఆగస్టు3న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం బెల్లంపల్లిలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి దేవిపోచమ్మ మాట్లాడుతూ. ..రాష్ట్రంలో దళితులు,బడుగు,బలహీన వర్గాలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం వాటి పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.భూమిలేని నిరుపేదలకు సాగుభూములు పంపిణీ చేయాలని, అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పించాలని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇంటి స్థలాలు,డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని,గ్రామాల్లో బెల్ట్ షాపులను నియంత్రించాలని,విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కోరారు.ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు



అమలు చేయాలని,ఎస్సీలకు బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, పారిశ్రామిక రుణాల సబ్సిడీ నిధులను విడుదల చేయాలని,కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వతీకరించి వారి పీఎఫ్ నిధులను వెంటనే ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం తిలక్ అంబేద్కర్,జిల్లా నాయకులు దాసరి శ్రీధర్,లింగాల వెంకటేశ్వర్లు,దెబ్బేట ప్రసాదరావు,దేవి కిరణ్ లాల్, ఆర్.జి. రాజేందర్,దాసరి సంపత్, సదాలక్ష్మి,రేణుక, దివ్య,జయమ్మ,యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి..

ముఖ్యమంత్రికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వినతి..

**మందమర్రి,జూలై27(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ పథకాల అమలులో ఆలస్యం చేయకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేసింది.సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ సూచనల మేరకు మంచిర్యాల జిల్లా కమిటీ,మందమర్రి పట్టణ, మండల కోర్ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మీడియా ద్వారా విన్నవించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కొలుగూరి విజయకుమార్ మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో సేవలందించిన వారిని మూడు విభాగాలుగా గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు.1969 నుంచి 2014వరకు ఉద్యమంలో అమరులైన లేదా దివ్యాంగులుగా మారిన ఉద్యమకారులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని,వారి కుటుంబాలకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 2001నుంచి 2009వరకు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కవులు, కళాకారులు,గాయకులు,ఉద్యమకారులను రెండో కేటగిరీలో చేర్చి



సంక్షేమ ప్రయోజనాలు కల్పించాలని కోరారు.అలాగే 2009నుంచి తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో 2014 వరకు ఉద్యమంలో పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల ఉద్యమకారులను మూడో కేటగిరీలో గుర్తించి వారికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మడిపెల్లి వెంకటేశం గౌడ్, నామని ముత్తయ్య,మొయ్య రాంబాబు, సురేందర్,సంగి సంతోష్,దాసరి రాజనర్స్,పోలు కుమార్, సలాముద్దీన్, ఖలీమ్,ఎండీ పాషా,బొలిశెట్టి రాంచందర్,బొల్లం రమేష్,పెనుగొండ సమ్మయ్య, పల్లె నరసింహులు,కొండిల్ల శ్రీనివాస్,పాత వీరస్వామి, ముల్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ పెద్ద చెరువు, తుమ్మ చెరువును పరిరక్షించాలి..

అధికారులకు బీజేపీ వినతిపత్రం--చర్యలు లేకుంటే ఆందోళనలు,న్యాయపోరాటం:

మేడ్చల్ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజహరినాథ్

**మేడ్చల్,జూలై27(సూర్యరేఖ)** మేడ్చల్ ప్రజలకు ప్రధాన నీటి వనరులైన పెద్ద చెరువు, తుమ్మ చెరువులను ఆక్రమణలు, మురుగునీరు,చెత్తాచెదారం బారిన పడకుండా పరిరక్షించాలని మేడ్చల్ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆమె ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సోమవారం మేడ్చల్ జిహెచ్‌ఎంసి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జల్లి శైలజహరినాథ్ మాట్లాడుతూ...చెరువుల పరిరక్షణ కోసం ఇప్పటికే పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్ద చెరువు,తుమ్మ చెరువుల్లోకి మురుగునీరు చేరడం,చెత్తాచెదారం పేరుకుపోవడం, శిఖం భూములు ఆక్రమణలకు గురవడం,శిఖం ఆనుకుని అక్రమ వెంచర్లు వెలుస్తున్నా సంబంధిత శాఖలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమన్వయంతో చర్యలు తీసుకోవాలి జీహెచ్‌ఎంసీ,ఇరిగేషన్,రెవెన్యూశాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి చెరువులను ఆక్రమణల నుంచి కాపాడడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు.చెరువుల హద్దులను స్పష్టంగా గుర్తించి భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.పెద్ద చెరువు,తుమ్మ చెరువుల్లోకి వస్తున్న మురుగునీటిని వెంటనే నిలిపివేయాలని, చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించాలని,శిఖం భూములపై జరిగిన ఆక్రమణలను తొలగించాలని, అక్రమ వెంచర్లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే చెరువుల పరిరక్షణలో విఫలమైన అధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టడంతో పాటు చెరువుల హద్దులను సర్వే చేసి శాశ్వత సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**చర్యలు లేకుంటే ఉద్యమం తప్పదు..**

తక్షణ చర్యలు చేపట్టకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను



సమీకరించి ఆందోళనలు, ధర్నాలు, కార్యాలయాల ముట్టడులు నిర్వహించడంతో పాటు అవసరమైతే న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని జల్లి శైలజ హరినాథ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కోశాధికారి లవంగ శ్రీకాంత్, మేడ్చల్ మాజీ సర్పంచ్ తాళ్లపల్లి మురళీగుప్త,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగం అర్జున్,బొజ్జ రాఘవరెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి,ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి,సర్వేశ్వరరెడ్డి,కార్యదర్శులు బండి విష్ణు, డీ.సాయి ,సత్యనారాయణరెడ్డి,కార్యవర్గ సభ్యులు దగ్గురాజు,సీనియర్ నాయకులు ధాత్రిక లక్ష్మణ్, చీర్ల సత్యనారాయణ,చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,బొజ్జ వంశీ రెడ్డి,జకట బాబురాజు,మహేష్ గౌలికర్,గోపు నాగరాజు,సదామణి నరేందర్,మామిళ్ల నర్సింగ్, అవినాష్ చారి,రతన్ రాథోడ్,ఎన్. ఎస్.గౌడ్,సందీప్ యాదవ్, పురుషోత్తం,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్ల-2 పనులు వేగవంతం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి..

స్థానికులకు 1,000ఉద్యోగాలు ఇవ్వాలి..

సింగరేణి రిటైర్డ్ కార్మికులకు రూ.10వేల కనీస పెన్షన్ కోరిన వంశీకృష్ణ,వివేక్

**మంచిర్యాల,జూలై27(సూర్యరేఖ)** పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని తాడిచెర్ల-2బొగ్గు గని ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,రాష్ట్ర గనులు,కార్మిక శాఖమంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని కోరారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కార్యాలయంలో ఆయనను మర్యాద



పూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై వినతిపత్రం సమర్పించారు.తాడిచెర్ల-2ప్రాజెక్టు ఆలస్యం కాకుండా త్వరితగతిన పూర్తి చేయాలని,ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు కనీసం వెయ్యి ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించడంతో పాటు నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం,పునరుద్ధరణ(ఆర్అండ్ఆర్) ప్యాకేజీని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా సింగరేణి సంస్థ నుంచి పదవీ విరమణ పొందిన కార్మికులకు కనీస నెలవారీ పెన్షన్ రూ.10 వేలుగా అందేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం తక్కువ పెన్షన్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేలాది మంది రిటైర్డ్ కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరారు. సింగరేణి అభివృద్ధి,బొగ్గు గనుల విస్తరణ,గనుల ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో చర్చించారు. ఈ అంశాలపై స్పందించిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తాడిచెర్ల-2 ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడం,స్థానిక యువతకు ఉపాధి కల్పించడం,ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు, సింగరేణి రిటైర్డ్ కార్మికుల కనీస పెన్షన్ అంశాలను సంబంధిత శాఖలతో చర్చించి సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రాజేంద్రనగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

మద్యం మత్తులో కారు బీభత్సం..

ప్రమాదంపై కేసు నమోదు..





**రాజేంద్రనగర్,జులై27(సూర్యరేఖ):** రాజేంద్రనగర్ పోలీసు ఉపకమిషనర్ కార్యాలయం సమీపంలో మద్యం మత్తులో అతి వేగంగా కారు నడిపిన ఓ వ్యక్తి,రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం,ఎరుపు రంగు కారు అతి వేగంగా దూసుకొచ్చి రోడ్డు దాటుతున్న వ్యక్తిని బలంగా ఢీకొట్టింది .ప్రమాదం అనంతరం స్థానికులు అప్రమత్తమై డ్రైవర్‌ను పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు.డ్రైవర్ తీవ్ర మద్యం మత్తులో ఉండటంతో సరిగా నిలబడలేని పరిస్థితిలో ఉన్నాడని,తన పేరు కూడా చెప్పలేకపోయాడని స్థానికులు తెలిపారు.కారులో ఉన్న ఓ యువతి ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించేందుకు నిరాకరించినట్లు సమాచారం.సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణ సందర్భంగా పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

## ఎట్టకేలకు ప్రారంభమైన భవానీనగర్ సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు..



**నాచారం,జూలై27(సూర్యరేఖ)** నాచారం భవానీనగర్ కాలనీలో ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ఎట్టకేలకు సోమవారం ప్రారంభమయ్యాయి.నిధులు మంజూరైనప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్యను స్థానికులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ప్రత్యేక చర్యలు చేపట్టారు.నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ టెండర్‌ను రద్దు చేయించి, షార్ట్ టెండర్ ప్రక్రియ ద్వారా కొత్త కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించడంతో సిమెంట్ రోడ్డు నిర్మాణం ప్రారంభమైంది. రోడ్డు నిర్మాణ పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్,మేడల మల్లికార్జున్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ...ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి,విఠల్ యాదవ్,సురేందర్,ఆనంద్, వేణు,సుగుణాకర్ రావు,శ్రీనివాస్,యూసుఫ్, రాంచందర్,జహీర్ భాయ్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేడ్చల్ సర్కిల్‌లో డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పర్యటన



**మేడ్చల్,జూలై27(సూర్యరేఖ)** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ నేడు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్‌లో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఉదయం10:00 గంటలకు గుండ్ల పోచంపల్లి,11:00 గంటలకు రాయిలాపూర్, గిర్మాపూర్, మేడ్చల్,అనంతరం మధ్యాహ్నం 12:00 గంటలకు కిష్టాపూర్--పూడూర్ డివిజన్ పరిధిలోని అత్వెల్లి, మేడ్చల్ పట్టణంలోని ఎన్‌జీఓస్ కాలనీలో నిర్వహించే సర్ కార్యక్రమాల్లో పాల్గొని బూత్ స్థాయి ఏర్పాట్లు, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పరిశీలించనున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,బూత్ లెవల్ ఏజెంట్లు ,ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది.సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని తోటకూర వజ్రేష్ యాదవ్ సూచించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి:

### కలెక్టర్ కుమార్ దీపక్




**బెల్లంపల్లి,జూలై27(సూర్యరేఖ)** రైతులు వరి సాగుపై మాత్రమే ఆధారపడకుండా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. సోమవారం సాయంత్రం బెల్లంపల్లిలో నిర్వహించిన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు .ప్రభుత్వం సబ్సిడీపై కందులు,పెసలు,అలసందలు తదితర ఆరుతడి పంటలకు సంబంధించిన విత్తనాలను రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆరుతడి పంటల సాగుతో ఆదాయాన్ని పెంచుకో వాలని రైతులకు కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి..

### మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి..





**నిజాంపేట,జూలై27(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి ఆధ్వర్యంలో విత్తన మేళా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాబోయే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.మొక్కజొన్న, రాగులు,జొన్నలు,నూనె గింజల పంటలు (ఆయిల్‌సీడ్స్)వంటి తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.వర్షాభావ పరిస్థితుల్లో ఈ పంటలు రైతులకు ఆర్థికంగా ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.రైతులు స్థానిక వాతావరణ పరిస్థితులను,వ్యవసాయశాఖ సూచనలను పరిగణనలోకి తీసుకుని పంటల ఎంపిక చేసుకోవాలని, అవసరమైన నాణ్యమైన విత్తనాలను విత్తన మేళా ద్వారా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చలమేటి నరేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,ఏఈఓశ్రీలత, రమ్య,కావ్య, వార్డు సభ్యుడు బండారి ఎల్లం,రైతులు సుధాకర్, నరసింహారెడ్డి, సిద్ధారములు,మల్లారెడ్డి,లక్ష్మణ్, ఫర్టిలైజర్ దుకాణదారులు భాస్కర్,లక్ష్మణ్, అనిల్,మహేష్,భాస్కర్,పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు,నోట్ పుస్తకాల పంపిణీ..

### ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



**మేడ్చల్, జూలై27 (సూర్యరేఖ)**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ డివిజన్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు ,నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేంద్రగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు స్వహస్తాలతో విద్యాసామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాఘవేంద్రగౌడ్ మాట్లాడుతూ...పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు తమ వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని,వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా నాణ్యమైన బ్యాగులు, నోట్ పుస్తకాలు అందించడం ద్వారా వారి తల్లిదండ్రులపై ఆర్థిక భారం కొంత మేర తగ్గుతుందని ప్రధానోపాధ్యాయులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్ఆ ర్ ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయు లు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాన్ష్ వైద్యం కోసం రూ.2.50లక్షల ఎల్ఓసీ అందజేత...




**నిజాంపేట,జూలై27(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన చిట్యా రాజయ్య మనవడు ఎనగంటి శివాన్ష్,8నెలల బాలుని తలకు న్యూరో సర్జరీకి సంబంధించి మెరుగైన వైద్యం పొందేందుకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో రూ. 2. 50 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ)ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా శివాన్ష్ కుటుంబ సభ్యులు వైద్య సహాయం అందించడంలో సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నందగోకుల్ సర్పంచ్ భానుప్రకాష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నసీరుద్దీన్, గ్రామ అధ్యక్షుడు మద్దికుంట శ్రీనివాస్,నాయకులు అనిల్ గౌడ్,మ్యాదరి నర్సింలు,కుమార్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నార్లాపూర్‌లో సర్ ప్రక్రియ పరిశీలించిన రాగి రాములు..



**నిజాంపేట,జూలై27(సూర్యరేఖ)** మండలంలోని నార్లాపూర్ గ్రామంలో కొనసాగుతున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ )ప్రక్రియను బీజేపీ మెదక్ జిల్లా సర్ ఇన్‌చార్జ్ రాగిరాములు పరిశీలించారు.గ్రామంలో ఇప్పటికే 90శాతం ప్రక్రియ పూర్తవడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల ఇన్‌చార్జ్,వార్డు సభ్యుడు బోయిని ప్రణయ్ కుమార్ గ్రామంలో సర్ కార్యక్రమం పురోగతిని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు,వార్డు సభ్యులు,బూత్ అధ్యక్షు లు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజాస్వామ్యానికి ఓటరు నమోదు కీలకమని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో నమోదయ్యే వరకు బీజేపీ కార్యకర్తలు ప్రజలకు అండగా ఉంటారని రాగిరాములు తెలిపారు.

## వెంకటాపూర్ (కె)లో కొత్త పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకుల వినతి..



**నిజాంపేట,జూలై27(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో బూత్ రేషనలైజేషన్‌లో భాగంగా కొత్త పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో 1,200కు పైగా ఓటర్లు ఉన్నందున ప్రస్తుతం ఒకే పోలింగ్ బూత్ ఉండటంతో ఎన్నికల సమయంలో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఓటర్ల సౌకర్యార్థం వెంటనే అదనపు పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపించి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగిరాములు, బీజేపీ మండల ఇన్‌చార్జి సిద్ధరామరెడ్డి,తీగల శ్రీనివాస్ గౌడ్, చిమ్మనమైన శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో అయ్యప్ప, హనుమాన్ ఆలయాల స్థల పరిశీలన..

### పీఠాధిపతి మాధవ నంద స్వామి...



**నిజాంపేట,జూలై27(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంతో పాటు చౌకత్‌పల్లి గ్రామంలోని శ్రీహనుమాన్ దేవాల యానికి సంబంధించి పీఠాధిప తి మాధవానంద స్వామి సోమవారం స్థల పరిశీలన నిర్వహించారు. ఆలయ అభివృద్ధి,భవిష్యత్ నిర్మాణ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి స్థానిక భక్తులతో చర్చించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వచనాలు పొందారు.ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని స్వామివారు సూచించారు.కార్యక్రమంలో పంతులు రాంమోహన్ శర్మ,సర్పంచ్ లు నరేందర్,సునీత బాబు నాయక్, ఉపసర్పంచ్ సూర రాములు,ఆలయ కమిటీ సభ్యులు రంజిత్ గౌడ్, బాలయ్య,యాదగౌడ్, వెంకటేష్ గౌడ్,రాజునాయక్,భక్తులు పాల్గొన్నారు.

## టేకులబస్తీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం.



**బెల్లంపల్లి,జూలై27(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తీ15వ వార్డులో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతి,వార్డు కౌన్సిలర్ వసంతతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు.కొత్త సీసీ రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. స్థానికులు రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి:

సబ్ కలెక్టర్ మనోజ్



**బెల్లంపల్లి,జూలై27(సూర్యరేఖ)** ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ఆయన తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు,ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు చెప్పారు.ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు తమ వినతులను సమర్పించారని,అర్హమైన ప్రతి దరఖాస్తుపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ మనోజ్ పేర్కొన్నారు.

## కాచాపూర్ సొసైటీ కోసం..

షబ్బీర్ అలీనీ కలిసిన కాంగ్రెస్ నాయకులు.



**కామారెడ్డి,జూలై27(సూర్యరేఖ)**బిక్కనూరు మండలం బస్వాపూర్ సింగిల్ విండో సొసైటీలో విలీనం కాబడిన కాచాపూర్ సొసైటీ విలీనాన్ని రద్దు చేసి కాచాపూర్ సొసైటీగా వేరు చేయాలని కోరుతూ కాచాపూర్ నాయకులు ప్రభుత్వ సలహాదారులు.మాజీ మంత్రి.షబ్బీర్ అలిని సోమవారం బిక్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలసి వినతిపత్రాన్ని అందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం కాచాపూర్ సొసైటీని వేరు చేయాలని కోరారు.ఈ మేరకు సభ్యుల తీర్మానం,ఆర్థిక లావాదేవీల విభజన,ఆయా గ్రామాల రైతుల ఆమోద పత్రాలతో కూడిన దరఖాస్తును సంబంధిత శాఖకు అందజేయాల్సిగా కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గాల్ రెడ్డి,బైండ్ల సుదర్శన్,గ్రామ అధ్యక్షులు నరసింగరావు, పాలకేంద్రం అధ్యక్షులు గాల్రెడ్డి,మాజీ సర్పంచులు బుల్లె యాదయ్య,బైండ్ల భూపతి,ఉపసర్పంచ్ దశరథం,వార్డు మెంబర్లు అమృతరావు,నాయకులు సంతోష్,భూమనిస్వామి,బైండ్ల శ్రీధర్,లింగం,షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కేకే ఓసీపీ,భూగర్భ గనులను పరిశీలించిన ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు






ఉత్పత్తి పెంపు,భద్రతా ప్రమాణాలు,బొగ్గు రవాణాపై అధికారులకు కీలక ఆదేశాలు..

**మందమర్రి,జూలై27(సూర్యరేఖ)** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె.వెంకటేశ్వర్లు సోమవారం మందమర్రి ఏరియాలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఏరియాలోని ఓపెన్‌కాస్ట్,భూగర్భ బొగ్గు గనులను పరిశీలించి ఉత్పత్తి, భద్రత,నాణ్యత,బొగ్గు రవాణా వ్యవస్థలపై సమీక్ష నిర్వహించారు.పర్యటనలో భాగంగా ముందుగా రామకృష్ణపూర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు (ఓసీపీ)ఫేజ్-2ను సందర్శించిన ఆయన,గని పరిసరాల్లో చేపడుతున్న అటవీ పునరుద్ధరణ కార్యక్రమాలు,ఫారెస్ట్ క్లియరెన్స్ పనుల పురోగతిని పరిశీలించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం కేకే ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును సందర్శించి బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకత,త్రైమాసిక లక్ష్యాల సాధనపై అధికారులతో సమీక్షించారు. ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు .తదుపరి శాంతిఖని,కాసిపేట-1, కాసిపేట-2భూగర్భ గనుల మైనింగ్ ప్రణాళికలను అధికారులతో కలిసి పరిశీలించారు.గనుల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేస్తూనే ఉత్పత్తి పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భూగర్భ గనుల్లో భద్రత కోసం వినియోగిస్తున్న స్టోవింగ్ బంకర్ల పనితీరును పరిశీలించిన అనంతరం కేకే ఓసీపీ రైల్వే సైడింగ్‌ను సందర్శించారు. వినియోగదారులకు బొగ్గు సరఫరా అంతరాయం లేకుండా రైల్వే సైడింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ,ఎస్ఓటు జీఎం జి.ఎల్.ప్రసాద్, ఏజీఎం (ఈ అండ్ ఎం)బాలాజీ భగవతి,డీజీఎం (సర్వే) ముఖ్యదేశాయ్,డీజీఎం (సివిల్)మదీనా భాష,కేకే ఓసీపీ మేనేజర్ కె.రామరాజు,క్వాలిటీ అధికారి ప్రదీప్,కేకే ఓసీపీ (పీఈ)వెంకటవంశీధర్, ఎస్ఎస్ఓ(ఎస్ అండ్ పీసీ)వెంకటేశ్వర్ రెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శకతతో పనులు నిర్వహించాలి..

చుక్కా మురళీధర్

ఏరియాలో ఇంటర్నల్ ఆడిట్ సమీక్ష సమావేశం..






**మందమర్రి,జులై27(సూర్యరేఖ)** సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ఇంటర్నల్ ఆడిట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సింగరేణి జనరల్ మేనేజర్ (ఎఫ్ అండ్ ఏ)ఇంటర్నల్ ఆడిట్ చుక్కా మురళీధర్ హాజరై వివిధ అంశాలపై అధికారులతో సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఇంటర్నల్ ఆడిట్ నివేదికలు,ప్రభుత్వ ఆడిట్ గమనింపులు, భూసేకరణ,స్థలాలకు సంబంధించిన అంశాలు, మైనింగ్ స్టోర్స్ నిర్వహణ తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు.ఆడిట్ అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ప్రతి విభాగంలో పారదర్శకతను పెంపొందించాలని చుక్కా మురళీధర్ సూచించారు.పనుల అమలులో వేగం, నాణ్యత,బాధ్యతాయుత వ్యవహారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.సమావేశం అనంతరం ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణతో పాటు వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది కలిసి చుక్కా మురళీధర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.రమేష్,ఎస్‌వో టు జీఎం జి.ఎల్. ప్రసాద్,కేకే ఏజెంట్ ఖాదిర్,కైరిగూడ ప్రాజెక్టు అధికారి ఎం.నరేందర్,ఎస్ఎస్‌వో (ఎస్ అండ్ పీ సీ) వెంకటేశ్వర్ రెడ్డి,జీఎం కార్యాలయ ఉన్నతాధికారులు,ఇంటర్నల్ ఆడిట్ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భక్తుల కోలాహలం నడుమ అత్యంత వైభవంగా గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మతల్లికి బోనాలు



**నాంపల్లి,హైదరాబాద్,జూలై27(సూర్యరేఖ)** సబ్జి మండి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గోల్కొండలో శ్రీశ్రీశ్రీ జగదాంబిక ఎల్లమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం భక్తుల కోలాహలం నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,బోనాల సమర్పణ,అమ్మవారికి అలంకరణలు,సాంప్రదాయ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.సబ్జి మండి గంగపుత్ర సంఘం సభ్యులు,కులస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ మహోత్సవానికి పూజ కమిటీ అధ్యక్షుడు కట్ట శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మామిడి సురేష్గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దొర్తుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఆనందేశి వేణుబాబు,ముఠా గోపాల్,పూస రాజు,కల్వ సుజాత తదితరులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం నిర్వాహకులను అభినందిస్తూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణతో పాటు పలు ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.భక్తుల రద్దీ మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయగా కార్యక్రమం ఆద్యంతం భక్తిశ్రద్ధల నడుమ విజయవంతంగా ముగిసింది.

## ఎల్ నినో సవాళ్లకు ముందస్తు వ్యూహం..

జలసిరి పనులు వేగవంతం చేయాలి..



**రామాయంపేట,జూలై27(సూర్యరేఖ)** మండల పరిషత్ కార్యాలయం రామాయంపేటలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి సురేష్ సిపిఓ అధ్యక్షతన మండల సర్పంచులు మండల స్థాయి అధికారులు,వీబీ జి ఆర్‌ఏఎంజి సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.జలసిరికి సంబంధించిన పనుల గురించి ఎల్ నినో ప్రభావం గురించి,పంటల మార్పిడి గురించి అధికారులు వివరించడం జరిగింది. సర్పంచులు తమకున్న సందేహాలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జలసిరి కార్యక్రమాల ద్వారా ఒడిసి పట్టడానికి ఫాంపాండ్,సోక్ పిట్ బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ చేయించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సురేష్. సిపిఓ,ఎంపీడీవో,అగ్రికల్చర్ ఆఫీసర్,వెటర్నరీ ఆఫీసర్,ఏఈ,పిఆర్ ఏఈ.ఆర్ డబ్ల్యు ఎస్బిబిజి ఆర్ ఏఎంజి,సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2న జిల్లా ఏఐటీయూసీ మహాసభలను జయప్రదం చెయ్యండి..

**రామకృష్ణాపూర్ పట్టణ కమిటీ ఏర్పాటు ..**


**భారీగా కార్మికులు తరలిరావాలని పిలుపు..**




**రామకృష్ణాపూర్,జులై 27(సూర్యరేఖ)** కార్మిక హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా భవిష్యత్ పోరాట కార్యాచరణను నిర్ణయించే వేదికగా ఆగస్టు 2న నిర్వహించే మంచిర్యాల జిల్లా ఏఐటీయూసీ మహాసభలు నిలవనున్నాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ అన్నారు.మహాసభల సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణ కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రామకృష్ణాపూర్‌లో సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 100ఏళ్ల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, గ్రామ స్థాయి నుంచి ఢిల్లీ వరకు కార్మిక ఉద్యమానికి నాయకత్వం వహిస్తోందని పేర్కొన్నారు.బ్రిటిష్ పాలన కాలం నుంచి కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 44కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో నిర్వీర్యం చేసే ప్రయత్నాన్ని ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కార్మికుల హక్కులను హరించడం,నిరుద్యోగాన్ని పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా బొగ్గుగని కార్మికులతో పాటు బ్యాంకింగ్, ప్రభుత్వ,ప్రైవేట్,ఇతర రంగాల కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మెలు నిర్వహించి హక్కుల పరిరక్షణకు ఉద్యమాలు చేపట్టారని చెప్పారు. సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, సంఘటిత,అసంఘటిత రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, జిల్లా ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య, మిట్టపల్లి పౌల్,సాంబయ్య,మొండి జెట్టి మల్లయ్య, వివిధ గనుల పిట్ సెక్రటరీలు హరి,రామకృష్ణ, ముకుందరెడ్డి,కమిటీ సభ్యులు,కాంట్రాక్టు కార్మికులు, సంఘటిత,అసంఘటిత రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# ఆధునిక వైద్య సేవల్లో ముందంజలో రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి..





**రామకృష్ణాపూర్,జులై27(సూర్యరేఖ)** రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి మరో అరుదైన వైద్య విజయాన్ని నమోదు చేసింది.ఇటీవల టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించుకున్న ఆర్‌కేఎన్‌టీ మైన్‌కు చెందిన శ్రీనివాస్ తండ్రి ఐలయ్య పూర్తిగా కోలుకుంటూ, శస్త్రచికిత్స అనంతరం కుట్లు తొలగించిన తర్వాత వైద్యుల పర్యవేక్షణలో విజయవంతంగా నడక ప్రారంభించారు.దీంతో రోగి కుటుంబ సభ్యులు వైద్య బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంఓ డా. మధుకుమార్ మాట్లాడుతూ...రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి అత్యాధునిక వైద్య సేవల అందింపులో మరో మైలురాయిని చేరుకుందని తెలిపారు.ఇప్పటికే టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన ఆసుపత్రి, తొలిసారిగా టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సను సైతం విజయవంతంగా పూర్తి చేసి, రోగిని తిరిగి సాధారణ జీవితానికి తీసుకురావడం వైద్య బృందం నైపుణ్యానికి నిదర్శనమని అన్నారు.మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ,సీఎంవో డా.కిరణ్ రాజ్ అందించిన ప్రోత్సాహం,సహకారంతో ఆసుపత్రిలో ఆధునిక వైద్య సదుపాయాలు మరింత విస్తరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ శస్త్రచికిత్సను విజయవంతం చేయడంలో ఆర్థోపెడిక్ వైద్యులు డా.సుహాసిని,డా.నరేష్,అనస్తీషియా నిపుణుడు డా.మధుకర్,ఆపరేషన్ థియేటర్ ఇన్‌చార్జ్ జ్యోతి సిస్టర్,నర్సింగ్ సిబ్బంది,ఆపరేషన్ థియేటర్ సిబ్బంది,ఇతర ఆసుపత్రి సిబ్బందిని ఆయన అభినందించారు.

# ఎరైవ్ అలైవ్ ప్రచారంలో ఎన్టీఆర్ జంక్షన్ వద్ద 200 హెల్మెట్లు పంపిణీ చేసిన హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్.



**నాంపల్లి,హైదరాబాద్,జూలై27 (సూర్యరేఖ)** రహదారి భద్రతపై అవగాహన పెంచేందుకు చేపట్టిన ఎరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా తారక్ ట్రస్ట్ సహకారంతో జూబ్లీహిల్స్ జోన్ ట్రాఫిక్ పోలీస్ శాఖ హైదరాబాద్లోని ఎన్టీఆర్ జంక్షన్ వద్ద రహదారి భద్రతా అవగాహన సదస్సులో ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కె.హరి ప్రసాద్,బంజారాహిల్స్ ట్రాఫిక్ పీఎస్ ఎస్హెచ్ఓ కె.సునీల్ నాయకత్వం వహించి,ద్విచక్ర వాహనదారులు,వెనుక కూర్చున్న ప్రయాణికులకు 200ఐఎస్ఐ ముద్ర కలిగిన హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు వాహనదారులతో ముఖాముఖిగా మాట్లాడుతూ...తలకు అయ్యే ప్రాణాంతక గాయాలను నివారించడంలో హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.రాంగ్ సైడ్ డ్రైవింగ్,వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్లు ఉపయోగించడం,మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.పౌరులందరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని,హెల్మెట్ ధరించాలని,దృష్టి మళ్లించే పనులకు దూరంగా ఉండాలని,లైసెన్స్ ఉన్న డ్రైవర్లు మాత్రమే వాహనాలను నడిపేలా చూడాలని కోరారు.ప్రజల నుంచి విశేష స్పందన లభించిన ఈ కార్యక్రమం,విద్య మరియు సమాజ భాగస్వామ్యం ద్వారా సురక్షితమైన రహదారులను నిర్మించడంలో పోలీస్ శాఖకున్న కట్టుబాటును పునరుద్ఘాటించింది.

## నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఘన సన్మానం..



**శంషాబాద్,జులై27(సూర్యరేఖ)**శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శంషాబాద్ రూరల్ ఫ్యూచర్ సిటీ పోలీసు స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా,గంజాయి,హుక్కా కేంద్రాలు,సంఘవిద్రోహ శక్తులపై ఉక్కుపాదం మోపాలని కోరారు .ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి,నేర నియంత్రణలో పోలీసులకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రారెడ్డి,మాజీ జెడ్పీటీసీ ఫ్లోర్ లీడర్ నీరటి తన్విరాజుముదిరాజ్,శంషాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు,పాలమాకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్,సర్పంచులు ప్రభాకర్ గౌడ్,బాలు ముదిరాజ్,రావి నాయక్,బిక్షపతి రెడ్డి,రవీందర్ నాయక్,లక్ష్మిలింగం,ఆంజనేయులు,బిక్యా నాయక్,గోపాల్ నాయక్,రాంగోపాల్,దేవేందర్ నాయక్,నర్సింహా,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దండు ఇస్తారి,చిన్నగోల్కొండ సొసైటీ చైర్మన్ దొణాకర్ గౌడ్,నర్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్,కచారం మాజీ సర్పంచ్ బిక్షపతి,రమేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రారెడ్డి,దేవేందర్,పవన్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విషాదంలో అండగా డాక్టర్ మోహన్ నాయక్..

**బాధిత కుటుంబానికి భరోసా..**



**రామాయంపేట,జూలై27(సూర్యరేఖ)** ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చే చేయి అందించడం నిజమైన సామాజిక బాధ్యతకు నిదర్శనం. .రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మన్నే గురువు కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు,లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మీనాక్షి మోహన్ నాయక్ మానవీయతను చాటుకున్నారు.హవేలీ ఘన్పూర్ మండలం ముత్తాయిపల్లి గ్రామానికి చెందిన మన్నే గురువు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు,లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మీనాక్షి మోహన్ నాయక్ వెంటనే గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి దుఃఖంలో భాగస్వాములై ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5,000 నగదు ఆర్థిక సహాయం అందించి,కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.డాక్టర్ మోహన్ నాయక్ చూపిన మానవీయ స్పందనకు గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం గ్రామ నాయకులు డాక్టర్ మోహన్ నాయక్‌ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్,బిక్షపతి, రాజు,సురేష్, బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి పోరాడాలి రాజేశం



**బెల్లంపల్లి,జూలై27 (సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమకారుల వేదిక (టీయూవీ) బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అలీ ఆధ్వర్యంలో సంయుక్త సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గోగర్ల రాజేశం భవిష్యత్ కార్యాచరణ, కమిటీల ఏర్పాటు,సంస్థ బలోపేతంపై చర్చించి పలు సూచనలు చేశారు.నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అచ్చే భాగ్యలక్ష్మి,ప్రధాన కార్యదర్శి బొడ్డు రాజ్యలక్ష్మి, జిల్లా నాయకురాలు బూట్ల వెంకటలక్ష్మి,గోలుసుల వినోద్, బూడిద గోవర్ధన్,జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ సత్తయ్య,కళాకారుల విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఎనగందుల దత్తు,ఉద్యమకారులు గొడిసెల మనోహర్,బూడిద ఓదేష్,ప్రవీణ్,కృష్ణ,శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో గళమెత్తిన

# టీడబ్ల్యూజేఎఫ్ -జంతర్ మంతర్ లో తెలంగాణ జర్నలిస్టుల ధర్నా..







**నాంపల్లి,హైదరాబాద్,జూలై27(సూర్యరేఖ)** దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో గళమెత్తారు.కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాత్రికేయులు పార్లమెంటు సమీపంలోని జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో పార్లమెంట్" పిలుపునందుకొని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఢిల్లీ తరలివచ్చిన పాత్రికేయులు ధర్నాలో పాల్గొని సమస్యలపై గొంతెత్తారు.ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు,ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులందరి పక్షాన తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ధర్నా చేయడం అభినందనీయమని అన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సంక్షేమం,భద్రత,హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందుండి పోరాటం చేయడం గొప్ప విషయమని అన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా ఈ ధర్నాలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్,సభ్యులు మాన్విక మిశ్రా,ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్,రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్,కుడుతాడి బాపురావు,కే.రమాదేవి, జగదీశ్వర్,పద్మనాభ రావు,వివిధ జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, రిటైర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం,జర్నలిస్టుల రక్షణ చట్టం,నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు,జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పునఃసమీక్ష తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి,కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు అందజేశారు.

# కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్..

ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి..

14రకాల నిత్యావసర వస్తువుల పంపిణీతో పాటు ఏఏవై కార్డులకు

పాత విధానంలోనే బియ్యం అందించాలని ప్రజావాణిలో వినతి



**కారేపల్లి,జూలై27(సూర్యరేఖ)** ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి పేదలకు ఆహార భద్రత కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాస)జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సింగరేణి తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయన అందజేశారు.ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ... నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పేద,మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునేందుకు చౌకధరల దుకాణాల ద్వారా బియ్యంతో పాటు 14రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలని కోరారు.అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కార్డుదారులకు గతంలో అమలు చేసిన విధంగానే 35 కిలోల బియ్యం సరఫరా కొనసాగించాలని, సభ్యుల సంఖ్య ఆధారంగా బియ్యం పంపిణీ చేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మార్పు వల్ల ఏఏవై కార్డుల ప్రాధాన్యం తగ్గిపోవడంతో పాటు నిజమైన పేదలు సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థను బలహీనపరిచే చర్యలను విరమించుకోవాలని,పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడం, ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను ప్రభుత్వం విరమించుకోకపోతే ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృత ఉద్యమాలు చేపడతామని కొండబోయిన నాగేశ్వరరావు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు కేసగాని ఉపేందర్,బానోత్ బస్సీలాల్, ఎజ్జు రత్నం,కరపటి సీతారాములు,ఎండి ఇస్మాయిల్, తుమ్మోజు రామ్మూర్తి,దార్ల బాబు,పాసిన్ని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వైద్యం వికటించి బాలుడు మృతి..

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో దారుణం..






**మరిపెడ,జూలై27(సూర్యరేఖ)** జ్వరం వచ్చిందని ఆర్ఎంపీ వద్దకు తీసుకొస్తే నిర్లక్ష్యంగా వైద్యం చేయడంతో పరిస్థితి విషమించి బాలుడు మృతి చెందాడు.ఈ సంఘటన మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం రాత్రి జరిగింది.బాధితులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన బల్గూరి సురేష్ రేణుక దంపతులు మండల కేంద్రంలో నివాసం ఉంటూ స్థానికంగా ఓ వాటర్ ప్లాంట్ లో పనిచేస్తూ జీవన సాగిస్తున్నారు.అయితే శనివారం చిన్న కుమారుడు బల్గూరి నాని(3)కి సుస్తీ చేయడంతో స్థానికంగా రాజీవ్ గాంధీ సెంటర్ లో ఉన్న ఆర్ఎంపి రవి వద్దకు ప్రథమ చికిత్సకు తీసుకెళ్లారు.బాలుడికి జ్వరం వచ్చిందని ఇంజక్షన్స్ వేస్తే తక్కువ అవుతుందని శనివారం ఆదివారం రెండు రోజులు ఇంజక్షన్లు వేసి సిరప్ లు ఇచ్చినట్లు బాధిత తండ్రి తెలిపారు.ఆదివారం సాయంత్రం శ్వాస తీసుకోవడంలో తీవ్రంగా ఇబ్బంది పడుతుండడంతో కుటుంబ సభ్యులు మరోమారు రవి డాక్టర్ వద్దకు తీసుకొని వెళ్లారు.ఆయాసం తగ్గేందుకు ఓ సిరప్ ఇచ్చి వేయమని చెప్పగా ఆర్ఎంపి చెప్పినట్లే తల్లిదండ్రులు చేశారు.అనంతరం రాత్రి 9 గంటల ప్రాంతంలో బాలుడు ఉలుకు పలుకు లేకుండా ఉండడం స్థానికంగా ఉన్న మరోవైద్యుడికి చూపించగా అప్పటికే బాలుడు చనిపోయినట్లు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆర్ఎంపి రవి నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు చనిపోయడని సురేష్ ఆరోపించారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం...

ఇచ్చిన మాట కోసం... మడమ తిప్పని,నాయకురాలు..

తలవంచని పౌరుషం... తలపెట్టిన పనులు...

లక్ష్యం చేరేవరకు పోరాడే.. యంగ్ అండ్ డైనమిక్ లీడర్..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పగడాల మంజులకు జన్మదిన శుభాకాంక్షలు



**కారేపల్లి,జూలై27(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పగడాల మంజులకు పుట్టినరోజు సందర్భంగా వారికి సింగరేణి మండల రిపోర్టర్ బోడ రవి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,అలాగే ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో నమ్మకున్న సిద్ధాంతాన్ని నమ్ముకున్న పార్టీని నమ్ముకున్న నాయకులను ముందు వరుసలో నడిపించేటట్టుగా వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే వారి అమెరికా పర్యటన దివ్యజ్యంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరోమారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి.?

సింగరేణి బీజేపీ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పుల్లారావు యాదవ్ పిలుపు



**కారేపల్లి,జూలై27(సూర్యరేఖ)** సింగరేణి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుల్లారావుయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్ రాథోడ్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.సింగరేణి మండల బీజేపీ అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ బలోపేతం,సభ్యత్వ నమోదు,గ్రామ స్థాయిలో పార్టీ విస్తరణ,ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యాచరణ,రానున్న పార్టీ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా పుల్లారావు యాదవ్ మాట్లాడుతూ... పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. రానున్న కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్ రాథోడ్ మాట్లాడుతూ... గిరిజనుల అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో పార్టీని మరింత విస్తరించి ప్రజలకు చేరువ కావాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా, మండల నాయకులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముఖ్యంగా అజ్మీరా బిచ్చనాయక్, గుగులోత్ మాన్సింగ్,కిషోర్,సురేష్,మూడ్ దశరథ్, గుగులోత్ హతిరాం నాయక్ (జిత్తా),తురక నారాయణ,శ్రీకాంత్, రమేష్,నరేష్,సురేష్,సుజాత తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## గాదెపాడు సర్పంచ్ భూక్య రంజిత్ అధ్యక్షతన వర్షాభావ పరిస్థితులపై గ్రామసభ..

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అధికారుల సూచనలు..



**కారేపల్లి,జూలై27(సూర్యరేఖ )**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కారేపల్లి మండలం లోని గాదెపాడు గ్రామపంచా యతీ కార్యాలయంలో వర్షాభావ పరిస్థితులు,ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభకు గాదెపాడు గ్రామ సర్పంచ్ భూక్యరంజిత్ అధ్యక్షత వహించారు.సమావేశంలో నీటిపారుదలశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాణిక్యారం వైద్యాధికారి డాక్టర్ సంధ్య,సహాయ నర్సు,ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు,వార్డు సభ్యులు,రైతులు, మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.నీటి వినియోగంలో పొదుపు పాటిస్తూ,పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ భూక్య రంజిత్ మాట్లాడుతూ... రైతులు పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని వ్యవసాయశాఖ,నీటిపారుదల శాఖ అధికారుల సూచనలను పాటించాలని కోరారు. గ్రామంలోని ప్రతి రైతు అప్రమత్తంగా ఉండి శాస్త్రీయ విధానాలను అనుసరించాలని పిలుపునిచ్చారు.

# సుగప్ప ముదిరాజ్ కి తెలంగాణ రక్షణ సేన నేతల ఘన నివాళి..

**నారాయణపేట,జూలై27(సూర్యరేఖ)** పేదరికాన్ని జయించి కష్టాన్ని పెట్టుబడిగా, నిజాయితీని మూలధనంగా చేసుకుని హైదరాబాద్‌లో ప్రముఖ బిల్డర్‌గా ఎదిగి,ముదిరాజ్ సమాజ అభ్యున్నతికి జీవితాంతం సేవలందించిన రాష్ట్రస్థాయి నాయకులు సుగప్ప ముదిరాజ్ మరణం అత్యంత బాధాకరమని తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కృష్ణ మండలం కున్సి గ్రామంలోని నిరుపేద కుటుంబంలో జన్మించిన సుగప్పముదిరాజ్ సెంట్రింగ్ కూలీగా జీవితాన్ని ప్రారంభించి,తన కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో హైదరాబాద్‌లో ప్రముఖ బిల్డర్‌గా ఎదిగారని కొనియాడారు.ఆస్తులు సంపాదించడం కంటే మనుషులను సంపాదించడమే గొప్పదని నమ్మి,తన పుట్టిన ఊరిని,సమాజాన్ని ఎప్పటికీ మరువకుండా సేవలందించిన మహోన్నత వ్యక్తిగా నిలిచారని పేర్కొన్నారు.ముదిరాజ్ సమాజ హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆయన కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర,జాతీయ స్థాయిలో విశిష్ట సేవలందించి,అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి విశ్వాసాన్ని పొందారని గుర్తుచేశారు. మక్తల్,నారాయణపేట నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించకపోయినా, ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడిగా చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.సుగప్ప ముదిరాజ్ మరణం కున్సి గ్రామానికే కాకుండా ముదిరాజ్ సమాజానికి,ఆయనను అభిమానించిన ప్రతి ఒక్కరికీ తీరని లోటని





తెలిపారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రక్షణ సేన తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ నివాళి కార్యక్రమంలో పల్లె బండ నర్సింలు,ఉల్లిగుండం మహేష్,నర్సాపురం పకీరప్ప,మైపాల్,నరహరి కందన్,పల్లి గ్రామ అధ్యక్షుడు కాశప్ప సునీల్ తదితరులు పాల్గొని సుగప్ప ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# "ఎస్ఐఆర్‌పై బీజేపీ ఫోకస్... బూత్‌లలో 24 గంటల ముమ్మర పర్యవేక్షణ"

రాష్ట్రశాఖ పిలుపుతో భారతీయ జనతా పార్టీ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి స్థాయి దృష్టి సారించింది. మండల వ్యాప్తంగా 24గంటల ప్రత్యేక ప్రవాసి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ బీఎల్ఏ-2లు,బూత్ అధ్యక్షులు,శక్తికేంద్ర ఇన్‌చార్జీలతో సమీక్ష నిర్వహించడమే కాకుండా,తొమ్మిది బూత్‌లను ప్రత్యక్షంగా సందర్శించి ఎస్ఐఆర్ పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించింది.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా పార్టీ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేసింది.









**రామాయంపేట,జూలై27(సూర్యరేఖ)** రాష్ట్రశాఖ పిలుపు మేరకు నిర్వహించిన 24గంటల ప్రవాసి కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మండల స్థాయిలో విస్తృత సమావేశాన్ని నిర్వహించింది.ఈ సమావేశంలో బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు,శక్తికేంద్ర ఇన్‌చార్జీలు పాల్గొని ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై సమగ్రంగా చర్చించారు.మండల పరిధిలోని వివిధ బూత్‌లలో ఎస్ఐఆర్ పనితీరు,బీఎల్ఏ-2ల బాధ్యతల నిర్వహణ,ఓటరు జాబితాల పరిశీలన, ఇంటింటి ధృవీకరణ వంటి అంశాలను సమీక్షించారు. అనంతరం పార్టీ మండల పదాధికారులు కలిసి తొమ్మిది బూత్‌లను ప్రత్యక్షంగా సందర్శించి, ఎస్ఐఆర్ ప్రక్రియ ఎలా కొనసాగుతోందో క్షేత్రస్థాయిలో పరిశీలించారు .ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలకు అవసరమైన సూచనలు చేస్తూ,ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా పనిచేయాలని నాయకులు స్పష్టం చేశారు.రాష్ట్ర పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా అమలు చేసేందుకు బూత్ స్థాయి నుంచి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు మాట్లాడుతూ...ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి అర్హ ఓటరు పేరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, కచ్చితత్వం కోసం పార్టీ యంత్రాంగం నిరంతరం ప్రజల మధ్యే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఖ

# విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

గిరిపురం సర్పంచ్ బాదావత్ నీలా సైదులు

ఎల్‌నినో ప్రభావంతో ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి..

మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్

గిరిపురం రైతు వేదికలో మూడు రోజుల విత్తన మేళా ప్రారంభం..









**మరిపెడ,జూలై 27(సూర్యరేఖ)** ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉంచిన నాణ్యమైన విత్తనాలను సద్వినియోగం చేసుకుని సకాలంలో సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని గిరిపురం గ్రామ సర్పంచ్ బాదావత్ నీలా సైదులు పిలుపునిచ్చారు.మరిపెడ మండలంలోని గిరిపురం రైతు వేదికలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న విత్తన మేళాను సోమవారం మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్ తో కలిసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నీలా మాట్లాడుతూ...రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని,నాణ్యమైన విత్తనాలను రైతులకు చేరవేయడానికి వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమకు అవసరమైన విత్తనాలను సకాలంలో కొనుగోలు చేసి సాగు ప్రారంభించాలని సూచించారు.నాణ్యమైన విత్తనాల వినియోగంతో అధిక దిగుబడులు సాధించడంతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం ఏఓ బోడ వీరాసింగ్ మాట్లాడుతూ.. .ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని సూచించారు.ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన పెసర,కంది,మినుము,వేరుశనగ,మక్కజొన్నతో పాటు వివిధ రకాల కూరగాయల విత్తనాలు రైతులకు ఈ మేళాలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు,వ్యవసాయ శాఖ సిబ్బంది,ప్రజాప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలగూడలో ఏ.ఐ.ఆర్.ఆర్.ఎఫ్ కమిటీ సమావేశం..



**సికింద్రాబాద్,జులై27(సూర్యరేఖ)** చిలకలగూడలో ఏ.ఐ.ఆర్.ఆర్.ఎఫ్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఇటీవల ఏ.ఐ.ఆర్.ఆర్.ఎఫ్ ప్రతినిధి బృందం న్యూఢిల్లీలోని రైల్వే భవన్‌ను సందర్శించి రైల్వే బోర్డు ఉన్నతాధికారులను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించిన విషయాన్ని కమిటీ సభ్యులు వెల్లడించారు.ఏ.ఐ.ఆర్.ఆర్.ఎఫ్ అధ్యక్షుడు డి.ఎస్.శ్రీధర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం రైల్వే బోర్డు అధికారులతో సమావేశమై రైల్వే ఉద్యోగులు,పెన్షనర్లు,రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ప్రధానంగా ఏ.ఐ.ఆర్.ఆర్.ఎఫ్ కు కార్యాలయ వసతి కల్పించడం,పి.ఆర్.సి.పి పాస్‌లను మాన్యువల్ విధానంలో కొనసాగించడం,8వ వేతన సంఘం సిఫార్సులను అమలు చేయడం,రైల్వే పెన్షనర్ల సంక్షేమ చర్యలు చేపట్టడం,రిటైర్డ్ రైల్వే ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలను రైల్వే బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రైల్వే బోర్డు చైర్మన్ మరియు సీఈఓ సతీష్ కుమార్,రైల్వే హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కె.కృష్ణకుమార్,రైల్వే బోర్డు అదనపు సభ్యురాలు రేణుశర్మ తదితర అధికారులకు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ఏ.ఐ.ఆర్.ఆర్.ఎఫ్ ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై రైల్వే బోర్డు అధికారులు సానుకూలంగా స్పందించారని కమిటీ సభ్యులు తెలిపారు. సమస్యల పరిష్కారానికి అధికారులు సానుకూలంగా స్పందించడం పట్ల ఏ.ఐ.ఆర్.ఆర్.ఎఫ్ కమిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ జాగృతికి కొత్త అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవి..






**మరిపెడ,జూలై27(సూర్యరేఖ)** తెలంగాణ జాగృతికి కొత్త చీఫ్ ను సంస్థ ఫౌండర్ కల్వకుంట్ల కవిత నియమించారు.రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవిని ప్రకటించారు.ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన మరిపెల్లి మాధవి కమిటీలో చురుగుగా ఏళ్ల తరబడి సేవలందించటంతోనే నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మరిపల్లి మాధవి మాట్లాడుతూ...ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం తీవ్రరూపం దాల్చిన సమయంలో,ఈ ప్రాంత సాంస్కృతిక వైభవాన్నీ,చారిత్రక నేపథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసేందుకు 2006లో తెలంగాణ జాగృ తిని స్థాపించినట్లు పేర్కొన్నారు.బతుకమ్మ ఉత్సవాల వేదికగా మహిళలను పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలోకి భాగస్వాములను చేయడంలో ఈ సంస్థ విశేష కృషి చేసిందని వెల్లడించారు.కాగా మరిపెడ మండలం నుంచి రాష్ట్ర స్థాయికి జాగృతిలో గుర్తింపు పొందటంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు.

## ఆగస్టు1న 'చలో హైదరాబాద్'ధర్నాను విజయవంతం చేయాలి:

టీపీయూఎస్ నాయకులు

6డీఏలు,పీఆర్సీ,హెల్త్ కార్డులు,పెండింగ్ బిల్లుల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్త నిరసనకు టీపీయూఎస్ పిలుపు




**మసాయిపేట,జూలై 27(సూర్యరేఖ)** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్)పిలుపు మేరకు ఆగస్టు1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ధర్నాను విజయవంతం చేయాలని మండల ఉపాధ్యాయులను సంఘం నాయకులు కోరారు.ఈ మేరకు మసాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'చలో హైదరాబాద్' ధర్నా పోస్టర్‌ను మండల విద్యాధికారి మధుసూదన్ రావు,మండల ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు రంగారెడ్డి, భద్రయ్య,.ఝాన్సీలు మాట్లాడుతూ ..ఉపాధ్యాయుల ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా ఆరు డీఏల బకాయిలు,పీఆర్సీ అమలు,హెల్త్ కార్డుల సమస్య,పెండింగ్ బిల్లుల చెల్లింపులు తదితర దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.ప్రభుత్వం ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ,నిరసనగా ఆగస్టు 1న జరిగే ధర్నాలో మండలంలోని ఉపాధ్యాయులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు,టీపీయూఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా ఉద్యోగాల నియామకలలో మాలలకు జరుగుతున్న అన్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి..

ఎంసిఎఫ్ రాష్ట్ర నేతల పిలుపు.



**రామాయంపేట,జూలై27(సూర్యరేఖ)** ఎస్సీ మాలలకు రోస్టర్ పాయింట్లు22 కేటాయించడం వల్ల విద్యా ఉద్యోగాలలో అన్యాయం జరుగుతుందని మాలల కోఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర నాయకులు శకుంతల తిరుపతయ్య పిశంకర్,లు ఆందోళన వ్యక్తం చేశారు.మాలల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రామయంపేట్ లోని శారద ఫంక్షన్ హాల్ లో మాలల రోస్టర్ పాయింట్ ని సవరించాలని,పరిరక్షించు కోవాలని రామాయంపేట ప్రాంతీయ సదస్సు జరిగింది.ఈ సదస్సులో మాలల కోఆర్డినేషన్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు శకుంతల, తిరుపతయ్య,పిశంకర్,లు మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సవరించి రోస్టర్ పాయింట్ 22 నుంచి12కు తగ్గించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో గ్రూప్ 2,స్త్రీ నిధి,ఆర్టీసీ పోలీస్ తదితర ఉద్యోగ నోటిఫికేషన్ లో మాలలకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని ఆరోపించారు. మాలల రోస్టర్ పాయింట్లు సవరించే వరకు ఉద్యోగ నిమకాలకు నోటిఫికేషన్ల జారిని నిలిపివేయలని డిమాండ్ చేశారు.మాలలకు జరుగుతున్న అన్యాయాలపై గ్రామ గ్రామన మాలలను చైతన్యపరిచి సంఘటితపరచాలని పిలుపునిచ్చారు. 2011లో మాలల జనాభా 15లక్షల ఉంటే 2024 లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన సామాజిక విద్య సర్వేలో మాలల జనాభా 14 లక్షలకు తగ్గించడంలో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు.వాస్తవంగా రాష్ట్రంలో మాలలు జనాభా 30లక్షలపైగా ఉంటదని గుర్తు చేశారు.మాలలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను మానుకోకపోతే ప్రభుత్వం వ్యతిరేకంగా మాలలు ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఎన్నికల హామీలో చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు.ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా ఖర్చు చేసి దళితుల సంక్షేమం అభివృద్ధి రక్షణలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. మాలలు చిరు వ్యాపారంలో రాణించాలని పిలుపునిచ్చారు.మాలలు ఆర్థిక సాధికారిత సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసిఎఫ్ జిల్లా ఇన్చార్జ్ జెల్లా సుధాకర్,జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ,మాజీ ఎంపీపీ గుండా ఎల్లం,దుబాసీ సంజీవ్,మాసాయిపేట మల్లేశం,బైరం కుమార్,బైరం సిద్ధిరాములు,గావు సురేందర్,బైరం రమేష్,టంకరి రాజు,కొక్కు బాబు, బ్యాగరీ చంద్రశీ,పద్మారావు,టంకరీ ప్రశాంత్, అనుములరాజు,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలి..

వెనుకబడిన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి..

మరిపెడ ఎంఈఓ గాదె అనితాదేవి

మండల స్థాయి ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ తొలి విడత ముగింపు..





**మరిపెడ,జూలై 27(సూర్యరేఖ)** శిక్షణా కార్యక్రమాల్లో నేర్చుకున్న ప్రతి అంశాన్ని ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచాలని ఎంఈఓ గాదె అనితాదేవి అన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో మూడు రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ తొలి విడత ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ..విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ వివిధ సబ్జెక్టుల్లో వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక బోధన అందించడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించి,వారిని తోటి విద్యార్థులతో సమాన స్థాయికి తీసుకురావడానికి ఉపాధ్యాయులు వినూత్న బోధనా విధానాలను అనుసరించాలని సూచించారు.తెలుగు,ఇంగ్లీష్,గణితం వంటి ప్రధాన సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి అభ్యసన లోపాలను అధిగమించేలా ప్రత్యేక బోధనా వ్యూహాలు,కార్యాచరణలు ,నైపుణ్యాభివృద్ధి పద్ధతులపైఈ సందర్భంగా మండల రిసోర్స్ పర్సన్స్ తో ఉపాధ్యాయులకు శిక్షణ అందించినట్లు తెలిపారు.మూడు రోజుల శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు తమకు అందించిన అంశాలను పాఠశాల స్థాయిలో అమలు చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఎంఈఓ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ జి.వెంకన్న,జి. మంగీలాల్,టి.శ్యాంబాబు, గుర్రం వెంకన్న,ఎన్. విశ్వనాథ్, ఎం.డి. ఇస్రత్ బేగం,సిఆర్ పి దోమల సత్య శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని అక్రమ నిర్మాణాలపై కన్నెత్తి చూడని పంచాయతీ కార్యదర్శి..!

ఏపీఎల్ అపోలో ట్యూబ్స్ లిమిటెడ్ కంపెనీలో జరుగుతున్న అనధికార నిర్మాణాలు..

నిబంధనలకు తూట్లు పొడుస్తున్న వైనం-

ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి






**చేగుంట,జూలై 27(సూర్యరేఖ)** వడియారం గ్రామ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమ నిర్మాణాల పట్ల స్థానిక పంచాయతీ కార్యదర్శి తీవ్ర ఉదాసీనత ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎటువంటి అనుమతులు పొందకుండానే ఇష్టానుసారంగా భారీ నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ,సంబంధిత కార్యదర్శి కన్నెత్తి కూడా చూడకపోవడంపై స్థానికులు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..

గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం ఎలాంటి భవన నిర్మాణం చేయాలన్నా ముందస్తుగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది.నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు చెల్లించాలి.అయితే,అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా వడియారం గ్రామ పరిధిలోని సర్వే నంబరు 443,444,538,539,ఏపీఎల్ అపోలో ట్యూబ్స్ లిమిటెడ్ కంపెనీలో జరుగుతున్న నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు.అనుమతులు లేకుండా అడ్డగోలుగా వెలుతున్న ఈ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి రావాల్సిన లక్షలాది రూపాయల ఆదాయానికి భారీగా గండిపడుతోంది.

స్థానికుల ఆగ్రహం..తక్షణ చర్యలకు డిమాండ్:

మత్తులో జోగుతున్న పంచాయతీ కార్యదర్శి తీరుపై గ్రామ మరియు మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పైఅధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,అనధికారికంగా జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పులి దాడిలో దూడ మృతి..రైతు ఆందోళన

ఘటనాస్థలాన్ని పరిశీలించిన అటవీ,పశుసంవర్ధక శాఖ అధికారులు--

పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ





**మసాయిపేట,జూలై27(సూర్యరేఖ)** చెట్ల తిమ్మపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పులిగుట్ట తండాలో పులిదాడిలో ఓ దూడ మృతి చెందింది.తండాకు చెందిన రైతు కరంతోడ్ మాంగ్యకు చెందిన దూడపై పులి దాడి చేసి చంపడంతో రైతు తీవ్రంగా నష్టపోయాడు.సమాచారం అందుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ అంశీ మనోహర్,వార్డ్ సభ్యుడు సాగర్,అటవీశాఖ రేంజ్ అధికారి చిరంజీవి, అటవీశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్,పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి డాక్టర్ రసజ్ఞరెడ్డి ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు.దూడ మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించడంతో పాటు ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు.అనంతరం అధికారులు బాధిత రైతు కరంతోడ్ మాంగ్యతో మాట్లాడి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుకు పరిహారం అందేలా నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు.అడవి ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గ్రామాల రైతులు పశువులను మేపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని,రాత్రి వేళల్లో పశువులను సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలని సూచించారు.పులి సంచారంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారని, అటవీశాఖ వెంటనే పులి కదలికలను పర్యవేక్షించి ప్రజల ప్రాణాలు,పశువుల రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు.

## మల్కాజ్‌గిరి సీఐగా విజయకుమార్ బాధ్యతల స్వీకారం







**మల్కాజ్గిరి,జులై27(సూర్యరేఖ)** మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా విజయకుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఉప్పల్ లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన ఆయనను తాజాగా మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయడంతో,సోమవారం అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు,సిబ్బంది నూతన సీఐ విజయకుమార్‌కు స్వాగతం పలుకుతూ గత సిఐ సత్యనారాయణకు వీడ్కోలు పలికారు.మల్కాజ్‌గిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిశీచిన సత్యనారాయణను ఈఓడబ్ల్యూకు బదిలీ చేశారు.ఆయన స్థానంలో ఉప్పల్ సీసీఎస్ నుంచి విజయ్ కుమార్‌ను నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ... మల్కాజ్‌గిరిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని,నేరాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని,ప్రజల సహకారంతో మల్కాజ్‌గిరి పరిధిని మరింత భద్రతాయుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.కొత్త బాధ్యతల్లో విజయకుమార్ సమర్థవంతంగా సేవలందించాలని పలువురు కోరుతున్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713